సూర్య
దినపత్రిక
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
ఆదివారం | 23 | ఫిబ్రవరి | 2025 | పేజీలు : 16




## అడ్డగోలుగా అక్రమ వెంచర్లు

ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్న రియాల్టర్లు

మునిసిపల్ అధికారులు ఏమైనా చోద్యం చూస్తున్నారా?

అనుమతులు లేకుండా వెంచర్ ఏర్పాటు

పర్మిషన్ లు ఉన్నాయి అని చూపిస్తూ కొనసాగిస్తున్న దందా



2 లో








# ప్లీజ్ ఓటు వేయండి...

ఊపందుకున్న ఎమ్మెల్సీ ప్రచార వేడి

అభ్యర్థుల చేతికి ఓటర్ల ఫోన్ నంబర్లు

ఓటు వేయాలని అభ్యర్థనలు

కులాలు, వర్గాల వారీగా ఓట్ల సమీకరణలు

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్. ఫిబ్రవరి 22, మేజర్ న్యూస్ సూర్య: ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారానికి నాలుగు రోజులే గడువు ఉండడంతో ప్రచారం ఊపందుకుంది. ప్లీజ్ ఓటు వేయండి అంటూ ఓటర్ల కు ఫోన్ చేస్తూ అభ్యర్థులు ఉపాధ్యాయులను అభ్యర్థిస్తున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికను అభ్యర్థులు ఛాలెంజ్ గా తీసుకోవడంతో ఈ సారి ఎన్నికలు ఉపాధ్యాయుల్లో జోష్ పెంచుతున్నాయి. కులాలు, సామాజిక వర్గాల వారీగా ఉపాధ్యా యులు విడిపో తున్నట్లు స్పష్టంగా కనిపిస్తున్నాయనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. ఈసారి ఉపాధ్యా య నియోజకవర్గాల ఎన్నికల ప్రచారం కొత్త పుంతలు తొక్కుతోంది. ఒక్కప్పుడు ఓటర్ల ను ఆకర్షించేందుకు అభ్యర్థులు గెలిస్తే తామేం మిగతా 2లో..

## సూర్య ఎఫెక్ట్

పేదలకి అందని వైద్యం కథనానికి కదిలిన జిల్లా యంత్రాంగం

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

ఏజెన్సీలో 24గంటల వైద్యసేవలు

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను సందర్శించిన జిల్లా వైద్యాధికారి గోపాల్ రావు



4 లో

## ప్రజల్లో విశ్వాసం కోల్పోయిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం



5 లో

మోడీ పాలనపై విశ్వాసంతోనే మూడోసారి ప్రజలు ఆయనను ప్రధానిగా గెలిపించారు

దేశంలో, రాష్ట్రంలోను ప్రత్యామ్నాయం బిజేపినే

పార్టీ మారిన ఎమ్మెల్యే లతో రాజీనామా చేయించి ఉప ఎన్నికలకు రావాలి

మోడీకి గానీ మాకు గానీ సవాల్ విసిరే స్థాయి రేవంత్ రెడ్డికి లేదు

ప్రశ్నించే గొంతుకు ప్రాధాన్యత ఇవ్వండి ఎంపి డి. కె అరుణ

## డోర్నకల్-గార్ల రైల్వే గేటు ఆరునెలలు మూసివేత




4 లో

## ప్రాణం తీసిన డబ్బా పాలు

పాలు పట్టిన కొద్దిసేపటికే ఇద్దరు 4 నెలల కవలల మృతి

రెండు రోజుల క్రితం మెడికల్ షాపులో కొనుగోలు చేసిన పాల డబ్బా

గొల్లపల్లిలో తీవ్ర విషాదం... వివరాలు సేకరిస్తున్న పోలీసులు

3 లో





# ప్లీజ్ ఓటు వేయండి....

మొదటి పేజీ తరువాయి..

చేస్తామో వివరిస్తూ ముందుకు సాగేవారు.తనను గెలిపించాలని సభలు, సమావేశాలు పెట్టి విజ్ఞప్తి చేసేవారు. ఈ ఎమ్మెల్సీ ఎన్నికలు గతానికి భిన్నంగా జరుగుతున్నాయనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. గతంలో ఇద్దరు , ముగ్గురు వ్యక్తులు లేదా ఉపాధ్యాయ సంఘాల మధ్య పోటీ కనిపించేది. ఈ సారి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థులు, ఉపాధ్యాయ సంఘాలు, పార్టీల నుండి అభ్యర్థులు రంగంలో దిగడంతోజోష్ పెంచుతున్నాయి. పోలింగ్ సమీస్తుండడంతో పరిమిత సంఖ్యలో ఓట్లు ఉన్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక విషయమై ఉపాధ్యాయ సంఘాల్లో హడావుడి నెలకొంది.

## ఓటు వేయాలని అభ్యర్థనలు...

ప్రచార సమయం దగ్గర పడుతున్న కొద్ది ఎమ్మెల్సీ అభ్యర్థులు ప్రచార వేడిని పెం చారు. అభ్యర్థులు ఓటర్ల ఫోన్ నెంబర్ల జాబితా తీసుకొని ఫోన్లు చేస్తూ ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు. తమ బంధువులు, ముఖ్యులతో రోజు వారికి ఫోన్ చేయిస్తూ ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు.అంతేకాకుండా పోలింగ్ కు కౌంట్ డౌన్ సమీపిస్తున్న నేపథ్యంలో విందులు,ఆత్మీయ సమ్మేళనాల పై దృష్టి సారించారు. అయితే ఉపాధ్యాయులు కులాల వారీగా విడిపోయి అభ్యర్థుల గెలుపోటములను నిర్దేశించే విధంగా పావులు కదుపుతున్నారు.



## అదనపు కలెక్టర్ కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి సీతక్క

ములుగు రూరల్ , ఫిబ్రవరి 22 ( మేజర్ న్యూస్ సూర్య) : ములుగు జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) మీమలపాటి మహేందర్ జీ తల్లి రాధాభాయి ఇటీవల అనారోగ్యంతో మరణించగా శనివారం రాష్ట్రపంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖా మంత్రి దనసరి అనసూయ (సీతక్క) పరామర్శించారు. జనగామ జిల్లా రఘునాథ్ పల్లిలోని మహేందర్ జీ ఇంటికి వెళ్లి రాధాభాయి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మృతికి గాల కారణాలను తెలుసుకున్న మంత్రి సీతక్క అదనపు కలెక్టర్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. మంత్రి వెంట స్థానిక కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.



## పోడు రైతులపై దాడి అమానుష చర్య

### సిపిఐ జిల్లా కార్యదర్శి కోరిమి రాజకుమార్

భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 22 మేజర్ న్యూస్:పోడు రైతులపై దాడి అమానుష చర్య అనిసిపిఐ జిల్లా కార్యదర్శి కోరిమి రాజకుమార్ అన్నారు. భూపాలపల్లి పట్టణంలోని స్థానిక రావి నారాయణ రెడ్డి భవన్ లో సిపిఐ పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సిపిఐ పట్టణ కార్యదర్శి సొత్తు ప్రవీణ్ కుమార్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ హాజరై మాట్లాడుతూ భూపాలపల్లి మండలం లోని ఆజంనగర్ గ్రామంలో ఫారెస్ట్ అధికారులు పోడు రైతులపై చేసిన దాడులను ఖండిస్తున్నట్లు తెలిపారు.గత 20 సంవత్సరాలుగా సాగుచేసుకుంటున్న భూములపై ఫారెస్ట్ అధికారుల దౌర్జన్యంగా రైతులు,మహిళలను చూడకుండా దాడి చేయడం చాలా బాధాకరమని అన్నారు.150 మంది ఫారెస్ట్ బృందం పోడు సాగు చేసుకున్న రైతులను విచక్షణారహితంగా కొట్టి, అక్రమంగా వారిపై కేసులు పెట్టడం జరిగిందన్నారు. ఆ రైతుల వద్ద సుమారు 5 లక్షల రూపాయల లంచం తీసుకున్నట్లు తెలిపినప్పటికీ అధికారులు ఇప్పటివరకు విచారణ చేపట్టకపోవడంలో ఆంతర్యం ఏముందో అర్థం కావటం లేదని అన్నారు. భూపాలపల్లి డిఎఫ్ఓ పై చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని, తప్పు చేసిన అధికారులపై




చర్యలు తీసుకోవాలని కోరారు. పోడు భూముల రైతులకు అండగా భారత కమ్యూనిస్టు పార్టీ ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు మాతంగి రామచందర్, నేరెళ్ల జోసెఫ్, పీక రవికాంత్, పొన్నగంటి రాజేష్, చంద్రయ్య,తిరుపతి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అడ్డగోలుగా అక్రమ వెంచర్లు

ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్న రియాల్టర్లు

మునిసిపల్ అధికారులు ఏమైనా చోద్యం చూస్తున్నారా?

అనుమతులు లేకుండా వెంచర్ ఏర్పాటు

కాగితాలపై ప్లాన్ తోనే ప్లాట్లు విక్రయాలు

పర్మిషన్ లు ఉన్నాయి అని చూపిస్తూ కొనసాగిస్తున్న దందా

తొర్రూరు,ఫిబ్రవరి 22 మేజర్ న్యూస్ (సూర్య): అడ్డగోలుగా అక్రమ వెంచర్లు ఏర్పాటు చేస్తూ రియాల్టర్లు అమాయకులను మోసం చేస్తున్నారు. వెంచర్ డిటిసిపి అనుమతులున్నాయంటూ, తక్కువ రేటు అంటూ కరపత్రాలు ముద్రించి అరచేతిలో స్వర్గాన్ని చూపుతూ కొనుగోలుదారులకు ప్లాట్లు అంటగడుతున్నారు. తొర్రూర్ మున్సిపాలిటీ పరిధిలో పదుల సంఖ్యలో వెంచర్లు వెలుస్తున్నాయి. ప్లాట్లు కొన్న సామాన్యులు రూ, లక్షల్లో నష్టపోతున్నారు.అధికారుల కళ్ల ముందే అక్రమాలు జరుగుతున్న కూడా వారు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు.వెంచర్ పేరిట సాగు భూముల్లో గుంట నుంచి ఐదు గుంట్ల చొప్పున ఒక యూనిట్ చేసి వ్యాపారం చేస్తున్నారు.

### అనుమతులు లేని వెంచర్లు

తొర్రూరు పట్టణం ఏటేటా విస్తరిస్తోంది. దీన్ని ఆసరా చేసుకొని మునిసిపల్ పరిధిలో అక్రమ వెంచర్లు యధేచ్ఛగా వెలుస్తున్నాయి. ఇళ్ల ప్లాట్లకు వస్తున్న డిమాండ్ నేపథ్యంలో రియల్టర్లు ఎలాంటి నిబంధనలు పాటించకుండా వెంచర్లు చేసి ప్రజలకు విక్రయిస్తున్నారు. మున్సిపల్ అధికారులు మాత్రం ప్రభుత్వ ఆదాయానికి తూట్లు పొడుస్తున్నారు.అరచేతిలో స్వర్గాన్ని చూపుతూ రియల్టర్లు కొనుగోలుదారులకు ప్లాట్లు విక్రయిస్తున్నారు. తీరా కొన్న తరువాత వెంచర్కు అనుమతి లేదని తెలుసుకొని అమాయకులు నెత్తి నోరు కొట్టుకుంటున్నారు. రియల్టర్లు చెప్పేది ఒకటి చేసేది మరోటిలా ఉంది. వెంచర్కు డీటీసీపీ, వంటి సంస్థల అనుమతులు తీసుకున్నామని, అన్ని అనుమతులు ఉన్న ప్లాట్లు తక్కువ ధరకే విక్రయిస్తున్నా మంటూ నమ్మబలుకుతున్నారు. ఇల్లు కట్టుకుంటే బ్యాంక్ లోన్ వస్తుందని చెబుతున్నారు. ప్లాట్లకు ఎల్లారెస్ వంటి చార్జీలేవీ కట్టనవసరం లేదని, రోడ్లు, నీటి వసతి, కరెంటు సదుపాయం వంటివి అన్నీ తామే కల్పిస్తామని చెప్పి బుట్టలో వేసుకుంటున్నారు. మునిసిపల్ అధికారులకు తెలియకుండానే ఈ తతంగం నడుస్తోందా? అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. పట్టణ ప్రణాళిక అధికారులను మేనేజ్ చేస్తే ఏమైనా చేసుకోవచ్చన్న ధీమాతో రియల్టర్లు వ్యవహరిస్తున్నారు.తొర్రూరు పరిధిలోని సర్వే నగర్,రామకృష్ణ థియేటర్ వెనుక భాగంలో , సర్వే నగర్ లోని ఇండ్లను అనుకొని ఇటీవల ఓ కొత్త వెంచర్ వెలిసింది. అయితే ఈ భూమిని వ్యవసాయేతర భూమిగా మార్చుకొని డెవలప్ చేస్తున్నారు. మున్సిపాలిటీ అనుమతి లేకుండానే ప్లాట్లు అమ్ముకాలు .అధికారులు నిత్యం తిరిగే ఈ ప్రాంతంలోనే అక్రమంగా వెంచర్ చేస్తున్నా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. దీనికి టౌన్ ప్లానింగ్ అనుమతి సైతం రాలేదు. వివిధ స్థాయిల్లో రియల్టర్లు ముడుపులు ముట్టజెప్పుతుండటం వల్లే అన్ని పనులు చేసుకుపోతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇదొక్కటే కాదు..తొర్రూరు మునిసిపల్ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా అనేక వెంచర్లు వెలుస్తున్నాయి. పేరుకు డీటీసీపీ లే అవుట్ అని ప్రచారం చేసుకుంటున్నారు. అయితే డీటీసీపీ నిబంధనల మేరకు వెంచర్లలో కల్పించాల్సిన సదుపాయలు మాత్రం కల్పించడం లేదు. డీటీసీపీ పేరు చెప్పుకొని అభివృద్ధి పనులు చేపట్టకుండానే ప్లాట్లు విక్రయాలు చేస్తున్నారు. అసలైతే డీటీసీపీ నిబంధనల ప్రకారం వెంచర్ మెయిన్ ఎంట్రెన్స్లో 60ఫీట్ల రోడ్డు కచ్చితంగా ఉండాలి. మిగతా చోట్ల 40ఫీట్లకు తగ్గకుండా రోడ్లు ఏర్పాటు చేయాలి. అలాగే తారు రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ, తగినన్ని ట్రాన్స్ఫార్మర్లు, స్ట్రీట్ లైట్లు, వెంచర్కు సరిపడ వాటర్ ట్యాంకులు, సంప్, సెప్టిక్ ట్యాంకు, పార్కు తదితర అభివృద్ధి పనులు తప్పక చేపట్టాల్సి ఉంటుంది. కానీ చాలా వెంచర్లలో పైన చెప్పిన వసతులు ఏవీ లేవు. నామ్కే వాస్తుగా మట్టి రోడ్లు వేసి చేతులు దులుపుకుంటున్నారు.తొర్రూరు లోని ఒకటి, రెండు తప్ప మిగతా పదుల సంఖ్యలోని వెంచర్లలో వాటర్ ట్యాంకు, సెప్టిక్ ట్యాంకులు సైతం నిర్మించలేదు. ఇంత జరుగుతున్నా మున్సిపల్ అధికారులు, పాలకవర్గం పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వ్యక్తం



అవుతున్నాయి.

### ప్రభుత్వ నిబంధనలకు తూట్లు

సాగు భూములను వెంచర్లు గా చేస్తున్న మున్సిపల్ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో అంతుపట్టడం లేదు. సాగు భూములను విధ్వంసం చేసే హక్కు ఎవరికీ లేదు. ఒక వేళ వెంచర్లు చేస్తే నిబంధన పాటించాలి. అధికారులు కార్యాలయాలకే పరిమితమై అడ్డదారి పనులకు ఊతమిస్తున్నారనే ఆరోపణలొస్తున్నాయి.వ్యవసాయ భూముల్లో శాశ్వత నిర్మాణాలకు అనుమతి లేదు. రియలెస్టేట్ వ్యాపారులు మాత్రం మట్టి రోడ్లు వేస్తున్నారు. గుంట నుంచి ఐదు గుంటలకు యూనిట్ చొప్పున ఫెన్సింగ్ వేసి గుంటకు రూ.10లక్షల నుంచి రూ.15లక్షలకు విక్రయిస్తున్నారు. ఎకరం భూమి కోటిన్నర నుంచి రెండు కోట్లకు కొని వెంచర్ చేసి నాలుగు నుంచి ఐదు కోట్లకు అమ్ముతున్నారు. ఈ దందాలో రైతులు నష్టపోతుండగా, రియల్ ఎస్టేట్ వ్యాపారులు కోట్లకు పడగలెత్తుతున్నారు

### అనుమతులు లేని వెంచర్ల పై చర్యలు తీసుకుంటాం...

#### శాంతి కుమార్ : మున్సిపల్ కమిషనర్, తొర్రూరు



అనుమతి లేని వెంచర్లు వెలిస్తే కూల్చివేస్తాం, వెంచరైనా ఏదైనా అన్ని అనుమతులు తీసుకున్నాకే అమ్మకాలు చేసుకోవాలి. సర్వే నగర్,రామకృష్ణ థియేటర్ వెనుక భాగంలో వెలిసిన వెంచర్ల నోటీసులు ఇచ్చినా కూడా. ఎలాంటి స్పందన లేదని క్షేత్ర స్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకుంటాం ఆయన తెలిపారు.వెంచర్ నిర్వాహ కుడు నిబంధనల మేరకే వెంచర్లో అభివృద్ధి పనులు చేయాలి. రూల్స్ పాటించని వెంచర్లపై చర్యలు తీసుకుంటాం. అనుమతి లేని వెంచర్లలో ఎవరూ ప్లాట్లు కొనొద్దు ఆయన అన్నారు.



# ప్రాణం తీసిన డబ్బా పాలు

గణపురం రూరల్ ఫిబ్రవరి 22 మేజర్ న్యూస్ సూర్య: డబ్బా పాలు ఇద్దరు చిన్నారుల ప్రాణం తీసింది. పాలు పట్టిన కొద్దిసేపటికే నాలుగు నెలల కవల పిల్లలు నిద్రలోనే మృతి చెందారు. పూర్తి వివరాల్లోకి వెళితే గొల్లపల్లి గ్రామానికి చెందిన మర్రి లాస్య అశోక్ దంపతుల 4 నెలల కవలలు ఒకరు బాబు ఒకరు పాప జన్మించారు. తల్లి లాస్య కు సరిపడా పాలు లేకపోవడంతో పుట్టినప్పటి నుండి డబ్బా పాలు కొనుగోలు చేసి చిన్నారులకు పట్టిస్తున్నారు. ఈ క్రమంలో రెండు రోజుల క్రితం గణపురం మండల కేంద్రంలోని మెడికల్ షాపులో ఓ కంపెనీకి చెందిన పాల పౌడర్ డబ్బా లాస్య కుటుంబ సభ్యులకు కొనుగోలు చేశారు. శనివారం ఉదయం 8 గంటలకు ఒకసారి,10 గంటలకు మరోసారి కవల పిల్లలకు పాలు పట్టించి పడుకోబెట్టారు. మధ్యాహ్నం సమయంలో ఇద్దరు చిన్నారుల్లో ఇలాంటి కదలిక కనిపించకపోవడంతో తల్లి లాస్య ఆందోళన చెంది వారిని అటు ఇటు కదిలించిన ఎలాంటి స్పందన స్పర్శ లేకపోవడంతో పాటు ముక్కు నుండి ఇద్దరు చిన్నారులకు పాలనురుగు కారుతూ కనిపించింది. దీంతో హుటాహుటినా స్థానిక ఆర్ఎంపీ వద్దకు చిన్నారులను తరలించారు పరిస్థితి విషమంగా ఉందని, ఆస్పత్రికి వెళ్లాలని సూచించగా.. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడ పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. పౌడర్ పాలు తాగడం వల్లే పిల్లలు మృతి చెందినట్లు తల్లిదండ్రులు, బంధువులు ఆరోపిస్తున్నారు. అల్లారు ముద్దుగా పెంచుకుంటున్న బిడ్డలు కనుల ముందే విగతజీవులుగా మారడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. చిన్నారుల మృతి విషయమై గణపురం ఎస్ఐ రేఖ అశోక్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది గొల్లపల్లి చేరుకుని చిన్నారులకు పట్టించిన పాల డబ్బాను మిగిలి ఉన్న పాలను పరిశీలించి పోలీస్ స్టేషన్ కు తరలించారు. చిన్నారుల మూర్తితో గొల్లపల్లిలో విశాద చాయలు అలుముకున్నాయి. పోలీసుల దర్యాప్తులో చిన్నారుల మృతికి కారణాలు తెలిసే అవకాశం ఉంది.




# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి



### పరకాల ఎస్ఐ శివ కృష్ణ

### ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో 10వ తరగతి టాలెంట్ టెస్ట్ పరీక్ష

పరకాల, ఫిబ్రవరి 22, మేజర్ న్యూస్ సూర్య: విద్యార్థులు బాగా కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని పరకాల ఎస్ఐ శివ కృష్ణ అన్నారు ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పదవ తరగతి టాలెంట్ పరీక్ష శనివారం పరకాల పట్టణ కేంద్రంలోని శారద, లిటిల్ ఫ్లవర్ ,చైతన్య, ఎస్ఆర్ డిజి, బాలాజీ స్కూల్స్ ల లో నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పరకాల ఎస్ఐ శివకృష్ణ హాజరై పరీక్ష పేపర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు బాగా కష్టపడి చదివి తల్లి దండ్రులకు మన ఊరికి గొప్ప పేరు తీసుకురావాలన్నారు. అలాగే సమాజ సేవలో కూడా ముందుండాలన్నారు. నేటి తరం యువత విద్యార్థులు చదివే లక్ష్యంగా పెట్టుకొని ముందుకు సాగాలన్నారు. చేడు అలవాట్లకు దూరంగా ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో శారద హై స్కూల్ చైర్మన్ సత్యం, ఎస్ ఆర్ డి జి ప్రిన్సిపల్ విజయ శ్రీ, ఎస్ఎఫ్ఐ



జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్ ,జిల్లా కమిటీ సభ్యులు మడికొండ ప్రశాంత్ ,బొజ్జ హేమంత్, బొచ్చు ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# మద్దులపల్లి లో రామాయణ నాటక ప్రదర్శన

కాళేశ్వరం ఫిబ్రవరి 22(మేజర్ న్యూస్ సూర్య) : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం మద్దులపల్లి గ్రామంలో గత ఐదు రోజులుగా రామా యణాన్ని గ్రామస్తులు నిర్వహించారు. పురాణం పురాణ కథల నాటకాలు, ప్రదర్శనలు అంతరించిపోతున్న తరుణం లో పల్లె వాతావరణంలో రామాయణ ఘట్టంలోని పాత్రల కు తగిన వేషాలను వేసుకొని ప్రదర్శన నిర్వహించారు. రామాయణంలో పాత్రలు నిర్వహించి ఐదు రోజులుగా నాటకాన్ని ప్రదర్శన నిర్వహించారు . శనివారం రామ లక్ష్మణులు లంకలో దాడిచేసి రావణాసురుని హతమార్చి లంకలో ఉన్న సీతను తీసుకుని వెళ్లి రాముడు సీతకు అగ్ని పరీక్ష నిర్వహించి సీతను తీసుకెళ్లాడు . అనంతరం పట్టాభిషేక ఘట్టాన్ని నిర్వహించారు. ఈ సన్నివేశాన్ని చూడడానికి చుట్టుపక్కల గ్రామాలు వారు మద్దులపల్లికి వచ్చి తిలకించారు. రామాయణం పాత్రలను పవిత్రంగా వేషం వేసి భక్తిశ్రద్ధలతో రాములవారిని కొలిచి విశేష పూజలు నిర్వహించారు.



# విద్యార్థులు ఉన్నతమైన ఆలోచనలు చేస్తూ ఉన్నత స్థితికి ఎదగాలి

### మోటివేషనల్ స్పీకర్ కజాంపురం దామోదర్

పరకాల, ఫిబ్రవరి 22, మేజర్ న్యూస్ సూర్య: సామాజికంగా, ఆర్థికంగా పేద వర్గాల నుంచి వచ్చిన విద్యార్థులు ఉన్నత స్థితికి ఎదగాలనే దృఢ సంకల్పం కలిగి ఉండాలని సి.డబ్ల్యూ.సి.సభ్యులు ,మోటివేషనల్ స్పీకర్ కజాంపురం దామోదర్ అన్నారు. శనివారం జిల్లాపరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాపాటు చేసిన 'సంస్కార వికాస శిక్షణ' కార్యక్రమంలో దామోదర్ ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నతమైన ఆలోచనలు చేస్తూ



ఉన్నత స్థితికి ఎదగాలని అందుకు విద్య ఒక ఉత్తమమైన మార్గమని అన్నారు. తాము ఎన్నుకున్న లక్ష్యాన్ని చేరుకునే క్రమంలో ఎదురయ్యే అవాంతరాలను అధిగమించే నైపుణ్యాన్ని పెంచుకోవాలని సూచించారు. ప్రపంచాన్ని అద్భుత స్థితికి తీసుకు రావడంలో తమ జీవితాలను త్యాగం చేసిన శాస్త్రవేత్తలు, తత్వవేత్తల జీవితాలను చదివి స్ఫూర్తిని పొందాలని తెలిపారు. పెద్దలు, సమాజం పట్ల వినయము, శిక్షణతో మెలగాలని, తమకు తాము స్వీయ క్రమశిక్షణతో ఆత్మగౌరవంతో ఎదగాలని అన్నారు. కార్యక్రమంలో గౌరవ అతిథిగా పాల్గొన్న ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు సంస్కారాన్ని అలవరచుకోవాలని, చదువులో నిర్లక్ష్యం వహించకూడదని అన్నారు. ప్రతి ఒక్కరు ఒక లక్ష్యాన్ని ఎన్నుకొని అందుకు అనుగుణంగా కృషిచేయాలని సూచించారు. సీనియర్ సిటిజన్, రిటైర్డ్ టీచర్ సుంకరి రామన్న మాట్లాడుతూ విద్యలో రాణించాలంటే ప్లానింగ్, ప్రిపరేషన్, ప్రెజెంటేషన్ అనే మూడు పద్ధతులను పాటించాలని సూచించారు. వయో వృద్ధులపట్ల మన ఇంట్లోని నానమ్మ, తాతయ్యలపట్ల ప్రేమ, గౌరవంతో మెలగాలని, సెల్ఫోన్ వదిలేసి వృద్ధులతో సన్నిహితంగా మెలగాలని, సీనియర్ సిటీజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ హనుమకొండ కార్యదర్శి తేరాల యుగందగర్ అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధు అధ్యక్షత వహించిన



కార్యక్రమంలో తాడూరి లక్ష్మీనారాయణ, పరకాల సీనియర్ సిటీజన్స్ సంస్థ గౌరవ అధ్యక్షులు బూషి ప్రభాకర్ రెడ్డి, అధ్యక్షులు నర్సింహారాములు, తేరాల యుగంధర్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## వయో వృద్ధుల అర్జీలను

# త్వరితగతిన పరిష్కరించాలి



### దివ్యాంగులకు ప్రతి నెల నాలుగవ శనివారం

### ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమం

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ టౌన్, ఫిబ్రవరి 22, మేజర్ న్యూస్ సూర్య: దివ్యాంగులకు ప్రతినెల





నాల్గవ శనివారం ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద వెల్లడించారు. శనివారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి తో కలసి దివ్యాంగులు, వయోవృద్ధుల నుండి వినతులు స్వీకరించి సంబంధిత అధికారులకు మానవతా దృక్పథంతో త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. నేటి ప్రజావాణిలో దివ్యాంగులు, వయోవృద్ధుల నుండి 13 అర్జీలను స్వీకరించి నట్లు తెలిపారు. గ్రీవెన్స్ లో డిఆర్డీఓ కౌసల్యాదేవి, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది, దివ్యాంగులు, వయోవృద్ధుల తదితరులు పాల్గొన్నారు.



## సూర్య ఎఫెక్ట్

### పేదలకి అందని వైద్యం కథనానికి కదిలిన జిల్లా యంత్రాంగం



కన్నాయిగూడెం, ఫిబ్రవరి 22(మేజర్ న్యూస్ సూర్య ): విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని ములుగు జిల్లా వైద్యాధికారి గోపాల్ రావు అన్నారు. నిన్నటి రోజున మేజర్ న్యూస్ సూర్య ప్రచురించిన ప్రజలకి అందని వైద్యం అనే కథనానికి స్పందించిన జిల్లా మంత్రి సీతక్క మరియు జిల్లా కలెక్టర్ టీ. ఎస్. దివాకర్ ఆదేశాల మేరకు శనివారం రోజున కన్నాయిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను తనిఖీ చేసారు. ఆసుపత్రి అంతా కలియతిరిగి ప్రజలకు అందుతున్న వైద్యసేవల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్యుల హాజరు పట్టికను పరిశీలించి ఫార్మసీ గదిని సందర్శించి మందుల రికార్డులను తనిఖీ చేసారు. అలాగే రక్తనమూనా కేంద్రాన్ని తనిఖీ చేసి రోజు ఎన్ని రకాల టెస్టులు చేస్తున్నారో ల్యాబ్ టెక్నీషియన్ సురేష్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇన్ పేషెంట్ వార్డ్ ను సందర్శించి పలు సూచనలు చేయడం జరిగింది.అనంతరం డీఎంహెచ్ఓ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతం అయినటువంటి కన్నాయిగూడెం మండలంలో 24గంట ల వైద్యసేవలు అందించడం జరుగుతుందని తెలిపారు.విధులు నిర్లక్ష్యం వహించిన డాక్టర్లపై విచారణ చేసి బాద్యులపై చర్యలు తీసుకుంటామని అన్నారు.

# ప్రతిపక్షాలపై బురద చల్లడం సిగ్గుచేటు

### రాజలింగమూర్తి హత్య పైవిచారణ వేగవంతం చేయాలి

### బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మోతే కరుణాకర్ రెడ్డి

గణపురం రూరల్ ఫిబ్రవరి22 మేజర్ న్యూస్ సూర్య: భూపాలపల్లి రాజలింగ మూర్తి హత్య కేసులో బీఆర్ఎస్ పార్టీ పై అసత్య ప్రచారం చేయడం సిగ్గుచేటని కావాలనే కాంగ్రెస్ నాయకులు కుట్ర చేస్తున్నారని వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పోలాసాని లక్ష్మీనరసింహా రావు,టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మోతే కరుణాకర్ రెడ్డి అన్నారు.గణపురం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మోతే కరుణాకర్ రెడ్డి అధ్యక్షతన శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకుల కుయుక్తులను ప్రజలు ఎప్పటికప్పుడు గమనిస్తూనే ఉంటున్నారని హత్యతో సంబంధంలేని వ్యక్తులకు అపాదించేలా కాంగ్రెస్ నాయకులు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు.హత్య విషయంలో రాజకీయం చేయడం మంచిది కాదని, హత్య కు భూ వివాదాలు కారణమని స్థానిక ప్రజలు, పోలీసులు చెప్పున్నప్పటికి, కావాలనే కాంగ్రెస్ పార్టీకి చెందిన నేతలు మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు,మాజీ మంత్రి హరీష్ రావు,మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డిపై అనవసర ఆరోపణలు చేయడం సరికాదన్నారు.. మీ పార్టీలో అంతర్గత స్వేచతో కొట్లాడుకునే మీరు ప్రజలను పక్కదారి పట్టించేందుకు చిల్లర మాటలు మానేయాలని అన్నాను.



మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డిపై ఇంకొకసారి నిరాధార ఆరోపణలు చేస్తే సహించేది లేదన్నారు..ఎవరి చరిత్ర ఏమిటో ప్రజలకు తెలుసని, ప్రభుత్వంలో ఉన్నది మీరే కదా దమ్ముంటే సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ చేపట్టి దోషులను శిక్షించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ పి ఎ సీ ఎస్ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, చెల్పూర్ మాజీ సర్పంచ్ నడిపెల్లి మధుసూదన్ రావు, కార్యదర్శి పేరాల దేవేందర్ రావు కెటిఆర్ సేన జిల్లా అధ్యక్షులు వీసం భరత్ రెడ్డి,మాజీ సర్పంచ్ కట్ల ప్రశాంతి శంకరయ్య, సీనియర్ నాయకులు జెన్నయ్య, బొట్ల స్వామి, మార్త సుధాకర్, గాజర్ల రాజు,సీతారాంపూర్ మాజీ సర్పంచ్ గంధం సుధాకర్, ధర్మరావుపేట గ్రామ కమిటీ ప్రెసిడెంట్ ఆకుల రాజకుమార్, ఓదెలు సాయి, చక్రి, అభిరామ్ తదితరులు పాల్గొన్నారు.

## డోర్నకల్-గార్ల రైల్వే గేటు

# ఆరునెలలు మూసివేత




డోర్నకల్ ఫిబ్రవరి 22: మేజర్ న్యూస్ (సూర్య): డోర్నకల్-గార్ల మార్గంలోని రైల్వే గేటు ఆరు నెలల పాటు మూసివేయనున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు.రైల్వే గేటు వద్ద నూతనంగా నిర్మిస్తున్న అండర్ బ్రిడ్జి, సీతారామ ప్రాజెక్టు లిఫ్ట్ ఇరిగేషన్ కాలువ పనుల దృష్ట్యా ఎల్.సి 90 గేటు నేటినుంచి సుమారు 6నెలల పాటు మూసివేయనున్నారు. ప్రయాణీకులు సహకరించి ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా రాకపోకలు సాగించాలని కోరారు

# ప్రజల్లో విశ్వాసం కోల్పోయిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం

**మోడీ పాలనపై విశ్వాసంతోనే మూడోసారి ప్రజలు ఆయనను ప్రధానిగా గెలిపించారు**

**దేశంలో, రాష్ట్రంలోను ప్రత్యాన్మాయం బిజేపినే**

**పార్టీ మారిన ఎమ్మెల్యే లతో రాజీనామా చేయించి ఉప ఎన్నికలకు రావాలి**

**మోడీకి గానీ మాకు గానీ సవాల్ విసిరే స్థాయి రేవంత్ రెడ్డికి లేదు**

**ప్రశ్నించే గొంతుకు ప్రాధాన్యత ఇవ్వండి**

**ఎంపి డి. కె అరుణ**



సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్ ఫిబ్రవరి 22, మేజర్ న్యూస్ సూర్య, కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో విశ్వాసం కోల్పోయిందని అందుకే కనీసం అభ్యర్థుల ను కూడా పోటీలో పెట్టలేదని మహబూబ్ నగర్ ఎంపి డి. కె అరుణ



అన్నారు. శనివారం బిజేపి పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రెస్ మీట్ లో డి. కె అరుణ మాట్లాడుతూ రేవంత్ పాలనకు మోడీ పాలనకు నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉందన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ఉప ఎన్నికలకు రావాలని సవాల్ చేశారు. ప్రజల్లో మీ మీద మీ పాలన మీద ఎంత నమ్మకం, విశ్వాసం ఉందో తెలుస్తోంద న్నారు. భారత్ ను 2047 కల్లా ఆర్థికంగా తొలి స్థానంలో నిలిపేందుకు మోడీ కృషి చేస్తున్నారని చెప్పారు. మోడీ పాలనపై విశ్వాసంతోనే మూడో సారి ప్రజలు ఆయనను ప్రధానిగా గెలిపించారని తెలిపారు. అలాంటి మహా నాయకుడు మోడీ పాలన చూసి రేవంత్ రెడ్డి సర్కార్ చూసి నేర్చు కోవాలన్నారు. ఒకప్పుడు వీసా ఇవ్వము అన్న అమెరికా లాంటి దేశ అధ్యక్షుడే ఎంత మర్యాదలు ఇస్తున్నారో తెలియాదా అన్నారు. అలాంటి విజనరీ లీడర్ ను చూసి నేర్చుకుంటే కొంతైనా బాగుపడతారని పేర్కొన్నారు. మోడీ కి గాని , మాకు గాని సవాల్ విసిరే స్థాయి రేవంత్ రెడ్డికి లేదన్నారు. ప్ర శ్నించే గొంతుకు ప్రాధాన్యత ఇవ్వాలని, రాష్ట్రంలో మూడు ఎమ్మెల్సీ స్థానాల కు ఎన్నికలు జరుగుతున్నాయని మూడు స్థానాల్లో నూ బిజేపి అభ్యర్థులు గెలుస్తారన్న నమ్మకం ఉందన్నారు. దేశంలో గాని రాష్ట్రంలోను ప్రత్యాన్మా యం బిజేపినే అన్నారు. తెలంగాణలో ఉపాధ్యాయులు విద్యా రంగ సమ స్యలు పరిష్కారం కావాలంటే బిజేపి అభ్యర్థి సరోత్తం రెడ్డిని గెలిపి ంచాలని పిలుపు నిచ్చారు. సమావేశంలో అభ్యర్థి సరోత్తమ్ రెడ్డి, బిజేపి నేతలు పాల్గొన్నారు.

# మహా శివరాత్రి, రంజాన్ పండుగ ఉత్సవాలకు విస్తృత ఏర్పాట్లు చేయండి

**బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే**

**వివిధ విభాగాల ఉన్నతాధికారులతో ఏర్పాట్ల పై సమీక్ష**

**వేసవి లో నీటి సమస్యల పరిష్కారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు**



వరంగల్ టౌన్, ఫిబ్రవరి 22, మేజర్ న్యూస్ సూర్య: మహా శివరాత్రి, పవిత్ర రంజాన్ పండుగల ఉత్సవాలకు విస్తృత ఏర్పాట్లు చేయాలని బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. శనివారం బల్దియా ప్రధాన కార్యాలయంలో వివిధ విభాగాల ఉన్నతాధికారులతో మహా శివరాత్రి, రంజాన్ పండుగల నేపథ్యం లో చేయాల్సిన ఏర్పాట్ల పై అధికారులతో నిర్వహించిన సమావేశం లో కమిషనర్ పాల్గొని సమర ధ్వంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ మహా శివరాత్రి సందర్భం గా బల్దియా పరిధి వరంగల్ నగర పరిధి లో 30 ఆలయాలు హన్మకొండ పరిధి లో 45 ఆలయాల్లో ఎలక్ట్రికల్ విభాగ అధికారులు లైటింగ్ ఏర్పాట్లు శానిటేషన్ అధికారులు ఆలయ ఆవరణలు పరిశుభ్రం గా ఉంచడం తో పాటు డస్ట్ బిన్ ల ఏర్పాటు చేయాలన్నారు. భక్తుల సౌకర్యార్థం మంచి నీటి ఏర్పాట్లు చేయాలని అంతే కాకుండా ఆలయ పరిసరాలలో ఫాగింగ్ చేయించాలని రంజాన్ పవిత్ర ఉపవాస దీక్షలు మార్చి 2 నుండి ఏప్రిల్ 2 వరకు కొనసాగే అవకాశం ఉన్నందున వరంగల్ పరిధి లో 55 మసీదుల్లో హన్మకొండ పరిధి లో 55 మసీదుల్లో ఎలక్ట్రికల్ విభాగం వారు సీరియల్ బల్బు లతో అందం గా అలంకరించాలని జిల్లా కలెక్టర్ సూచించినట్లు వక్ఫ్ బోర్డు నుండి తగు ఏర్పాట్లు చేసేలా చూడాని అన్నారు. మసీదుల్లో శానిటేషన్ తో పాటు ఫాగింగ్ చేపట్టేలా చూడాలని షబ్ -ఏ- బరాత్ పండుగ సందర్భం గా అన్ని ఏర్పాట్లు చేయాలని ఈ సందర్భం గా కమిషనర్ అధికారులకు సూచించారు.



**వేసవి కాలం నేపథ్యం లో నీటిసరఫరా తీరు పై సమీక్ష**

వేసవి కాలం నేపథ్యం లో బల్దియా వ్యాప్తం గా నీటి ఎద్దడి తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని కమిషనర్ తెలిపారు. నగర వ్యాప్తం గా ఉన్న ఫిల్టర్ బెడ్ లలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. వడ్డేపల్లి కే యు సి ఫిల్టర్ బెడ్ ల యందు పంపు సెట్లు ఏర్పాటు చేయాలని నీటి సరఫరా తీరు పై వర్క్ ఇన్స్పెక్టర్ లు ఏ ఈ లు క్షేత్ర స్థాయి లో రెగ్యులర్ గా పర్యవేక్షణ జరపాలని తెలిపారు. తక్షణ అవసరాలకోసం రోజు వారీ లేబర్ లను ఏర్పాటు చేసుకోవాలని, నీటి సరఫరా జరుగుతున్న బావు ల్లో బ్లీచింగ్ పౌడర్ వేయాలని పేర్కొన్నారు. పనిచేయని బోర్ వెల్స్ చేతి పంపులకు వెంటనే మరమ్మత్తులకు చేయించాలని ,నగర పరిధి లో నీటి సరఫరా జరగని ప్రాంతాల్లో 24 వాటర్ ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలని అన్నారు. నగరం లో 85 శాతం ప్రాంతాల్లో రోజువారీ నీటి సరఫరా 15 శాతం ప్రాంతాల్లో రోజు విడిచి రోజు నీటి సరఫరా జరగాలని నీటి సరఫరా కు సంబంధించి చిన్న చిన్న మరమత్తులు ఉంటే పూర్తి చేసి నీటి సరఫరా లో అవాంతరాలు లేకుండా చూడాలని తెలిపారు. ఎస్ ఈ సంబంధిత అధికారులతో నీటి సరఫరా తీరు పై రోజు సమీక్షించాలని వేసవి కాలం నేపథ్యం లో నగర అవసరాలకు సరిపడే నీటి నిల్వాలు ధర్మసాగర్ లో అందుబాటు లో ఉన్నాయని నీటి సరఫరా లో ఏమైనా సమస్యలు ఎదురైతే టోల్ ఫ్రీ నెం. 9701999645, 7207908583 వాట్స్ ఆప్ నం:9701999676 లలో సంప్రదించాలని కమిషనర్ నగర వాసులను కోరారు. కార్యక్రమంలో ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర , బయాలజిస్ట్ మాధవరెడ్డి , ఎంహెచ్ఓ డా. రాజేష్ , ఈ ఈ లు మహేందర్ ,శ్రీనివాస్, సంతోష్ బాబు, డి ఈ లు రంగారావు ,రాజ్ కుమార్ ,రవి కిరణ్ సానిటరీ సూపర్వైజర్లు భాస్కర్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో

# గెలుపే లక్ష్యంగా పని చేయాలి





## నాయకత్వంలో కొత్త, పాత అని తేడా లేకుండా పని చేయాలి

### శాయంపేటలో జరిగిన కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే జీఎస్సార్

శాయంపేట , ఫిబ్రవరి 22, మేజర్ న్యూస్ సూర్య : రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని, కష్టపడ్డ ప్రతీ ఒక్కరికీ అవకాశాలు వస్తాయని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.శనివారం మండల కేంద్రంలోని ఎస్వికెకే ఫంక్షన్ హాల్ లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుచ్చిరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన మండల స్థాయి కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పదేళ్ల పాటు అధికారంలో ఉన్న భారాస ప్రభుత్వం నిరుద్యోగులను తీవ్రంగా వంచించిందని ఆరోపించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారాస, భాజాపా కలిసిపోయి లోపాయికారి ఒప్పందం కుదుర్చుకున్నాయని అన్నారు. యువత నైపుణ్యాలను మెరుగుపరిచేందుకు యంగ్ ఇండియా స్కిల్ యూనివర్శిటీని నెలకొల్పినట్లు తెలిపారు. పేద, నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ను ప్రారంభించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి 50 వేలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేశామని తెలిపారు. త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో దాదాపు అన్ని గ్రామాలలో పార్టీ అభ్యర్థులు ఘన విజయం సాధించాలని, అందుకొరకు ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. కష్టపడే ప్రతి ఒక్కరికి అవకాశాలు వస్తాయని, పదవులు కోరుకుంటే రావని, ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను గడపగడపకు తీసుకెళ్లే బాధ్యత గ్రామ నాయకులదేనన్నారు. వీలైనన్ని ఎక్కువ గ్రామాలు ఏకగ్రీవం అయ్యేలా చూడాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పాత, కొత్త నాయకత్వం అని తేడా లేకుండా పనిచేయాలన్నారు. గ్రామాలలో వర్గాలుగా విడిపోయి పార్టీకి నష్టం చేసేలా చూస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా మహిళా అధ్యక్షురాలు సరళ, తెలంగాణ రాష్ట్ర కార్మిక మినిమం వేజెస్ బోర్డు మెంబర్ బాసాని చంద్రప్రకాష్, రామ్ నరసింహారెడ్డి, పరకాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారేపల్లి రవీందర్, మాజీ చైర్మన్ పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి చల్లా చక్రపాణి, మాజీ సర్పంచులు కందగట్ల రవి, చిట్టి రెడ్డి రాజిరెడ్డి, అబ్బు ప్రకాశ్ రెడ్డి, బాసని శాంత, నాయకులు చిందం రవి, దుబ్బాసి కృష్ణమూర్తి, వైనాల కుమారస్వామి, బాసాని మార్కండేయ, కొమ్ముల భాస్కర్, మారేపల్లి రాజు, రాజేందర్, కట్టయ్య, జంగారెడ్డి, కొమురయ్య, శంకరాచారి, రవి పాల్, బొల్లేపల్లి సవానందం, వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలను పకడ్బందీగా అమలు చేయాలి



పరకాల, ఫిబ్రవరి 22, మేజర్ న్యూస్ సూర్య: ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలను పకడ్బందీగా అమలు చేయాలని పరకాల రెవెన్యూ డివిజన్ అధికారి డాక్టర్ కె. నారాయణ ,ఎసిపి సతీష్ బాబులు అన్నారు. శనివారం ఆర్డీవో కార్యాలయంలో ఆర్డిఓ నారాయణ ఎసిపి సతీష్ బాబు ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఎన్నికల అధికారులతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించాలని ఎలాంటి పొరపాటులకు తావివ్వొద్దని అన్నారు. సమావేశంలో డివిజన్ పరిధిలోని తహసిల్దారులు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకి అన్ని ఏర్పాట్లు పూర్తి

### మండల ఎన్నికల అధికారి తహసీల్దార్ వేణు గోపాల్



కన్నాయిగూడెం, ఫిబ్రవరి 22(మేజర్ న్యూస్ సూర్య ): ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలో వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయని మండల ఎన్నికల అధికారి తహసీల్దార్ వేణు గోపాల్ శనివారం రోజున ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. అనంతరం తహసీల్దార్ మాట్లాడుతూ మండలం వ్యాప్తంగా 19మంది ఓటర్లు ఉన్నారని వారికి ఓటర్ స్లిప్పుల పంపిణీ కార్యక్రమం పూర్తి అయిందని తెలిపారు.మండల కేంద్రంలోని బాలుర ఆశ్రమ పాఠశాలలో పోలింగ్ స్టేషన్ నెంబర్ 73ను జిల్లా అధికారులు కేటాయించడం జరిగిందని తెలిపారు.

# నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో అడ్వెంచర్ క్యాంప్

హనుమకొండ, ఫిబ్రవరి 22 ,మేజర్ న్యూస్ సూర్య: నెహ్రూ యువ కేంద్రం హనుమకొండ జిల్లా ఆధ్వర్యంలో మై భారత్ ప్రోగ్రామ్ కింద వరంగల్ కోట, గుండు చెరువు పరిసర ప్రాంతంలో అడ్వెంచర్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నెహ్రూ యువ కేంద్రం ఉపదర్శకుడు చింతల అన్వేష్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన హనుమకొండ జిల్లా యువజన, క్రీడల అధికారి గుగులోతు అశోక్ కుమార్ మాట్లాడుతూ, అడ్వెంచర్ క్యాంప్ ద్వారా శారీరక దృఢత, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, జట్టుగా పని





చేసే నైపుణ్యం, సహకార భావన, సమస్యల పరిష్కార సామర్థ్యం, విమర్శనాత్మక ఆలోచన, భయాలను అధిగమించడం వంటివి అభివృద్ధి చెందుతాయని తెలిపారు. ముఖ్యంగా బాలికలు తమ సామర్థ్యాన్ని ఏ రంగంలోనైనా ప్రదర్శించవచ్చు అని పేర్కొన్నారు. ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరైన జాతీయ యువజన పురస్కార గ్రహీత మండల పరశురాములు మాట్లాడుతూ, అడ్వెంచర్ క్యాంప్ అనేది ప్రత్యేకమైన అనుభవాన్ని అందిస్తూ, శారీరక, మానసిక మరియు సామాజిక నైపుణ్యాలను మెరుగుపరచడానికి సహాయపడుతుంది. ఇది వ్యక్తులను తమ పరిమితులను దాటి ముందుకు సాగేందుకు ప్రోత్సహించి, సహజ వాతావరణాన్ని మరింతగా అర్థం చేసుకునేలా చేస్తుంది అని అన్నారు. ఇది భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించిన 'మై




భారత్' కార్యక్రమం ద్వారా యువతకు గొప్ప వేదికగా మారుతోందని, ఇంకా, భారత ప్రభుత్వం అంతర్జాతీయ యువ మార్పిడి కార్యక్రమాలను ప్రారంభించాలని కోరుతున్నాను అని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో హనుమకొండ జిల్లా పర్యాటక అధికారి ఎం. శివాజీ, ప్రభుత్వ పింగ్లే డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి, వైస్ ప్రిన్సిపాల్ డా. జి. సుహాసిని, డా. సువర్ణ , డా. మమత, డా. రత్నమాల , డా. సురేశ్ బాబు, ఆర్. రాజేశ్వరి, అడ్వెంచర్ కోచ్లు పి. అన్విత, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

### ఫిబ్రవరి 25వ తేదీ నుండి మార్చి 1వ తేదీ వరకు వారం రోజులపాటు నిర్వహించే

# మహాశివరాత్రి మహా జాతరకు విస్తృత ఏర్పాట్లు



పాలకుర్తి పిబ్రవరి 22 మేజర్ న్యూస్ (సూర్య): మహాశివరాత్రి పురస్కరించుకొని పాలకుర్తిలో నిర్వహించే శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవం సందర్భంగా నిర్వహించనున్న మహా జాతర ఏర్పాట్లను అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్, డిసిపి రాజమహేంద్ర నాయక్, వర్ధన్నపేట ఏసిపి నరసయ్య ఆర్డీవో వెంకన్న లతో కలిసి శనివారం పాలకుర్తి ఎంపీడీవో కార్యాలయంలో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ మాట్లాడుతూ శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి వారి దేవాలయాన్ని రంగురంగుల విద్యు ద్దీకరణ దీపాలతో దేదీప్యమానంగా అలంకరించాలన్నారు. అంగరంగ వైభవ పేతంగా జరగనున్నందున కళ్యాణం తిలకించేందుకు వచ్చే భక్తులకు చేపట్టే ఏర్పాట్లు విస్తృతంగా చేపట్టాలని అదనపు కలెక్టర్ సంబంధిత శాఖల వారీగా అధికారులకు ఆదేశాలిచ్చారు.విద్యుత్ సరఫరా నిరంతరంగా జరగాలని, వేసవి ని దృష్టిలో పెట్టుకొని త్రాగునీరు కొరత రాకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు.ఈ మహా జాతరకు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అభిషేకం పూజా సామాగ్రి వివరాలు ఫ్లెక్సీ ల పై ముద్రించి ప్రదర్శింప చేయాలని ఆలయ కార్యనిర్వాహణ అధికారి మోహన్ ను ఆదేశించారు.భక్తులకు ఎక్కడా నీటి కొరత రాకుండా మిషన్ భగీరథ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు.పార్కింగ్ ప్రదేశాలలో

**భక్తులకు అందుబాటులో త్రాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యాలు**

**పాలకుర్తి నలువైపులా వాహనాల పార్కింగ్ ప్రదేశాలు**

**భక్తుల రాకపోకలకు ఆర్టీసీ విస్తృత సేవలు**

**స్వామివారి ప్రసాదం అందించేందుకు కౌంటర్లు ఏర్పాటు**

**భక్తులకు ఇబ్బందులు కలగకుండా సమస్యలను తక్షణం పరిష్కరించేందుకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు**



మరుగుదొడ్లు త్రాగునీటి సౌకర్యాలు వైద్య శిబిరాలు తప్పనిసరిగా ఉండాలన్నారు.అదేవిధంగా పట్టణ రద్దీ పురస్కరించుకొని వాహనాలను కట్టడి చేయాలని గుట్ట పైకి అనుమతి లేదన్నారు.కళ్యాణమండపంలో స్వామివారి కళ్యాణ మహోత్సవం భక్తులు తిలకించేలా ఘనంగా ఏర్పాట్లు చేపడతా మన్నారు.ఆరు ఎల్ఇడి స్క్రీన్ లను కూడా ఏర్పాటు చేయిస్తామన్నారు .సిబ్బందికి గుర్తింపు కార్డులు అందించి విధి నిర్వహణలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా పర్యవేక్షిస్తామన్నారు.జాతరకు వచ్చిన భక్తులు జాగరణ



చేయనున్నందున దోమలను పారద్రోలేందుకు ఫాగింగ్ చేపడతామన్నారు.ఎడ్లబండ్లపై భక్తులు తరలి రానున్నందున పశువులకు వైద్యం మందులు అందుబాటులో ఉండాలని సంబంధిత పశు సంవర్ధక శాఖ అధికారికి సూచించారు. ఎలక్షన్ కోడ్ ను దృష్టిలో ఉంచుకొని ఎటువంటి ప్రచారాల ఫ్లెక్సీలను అనుమతించబోమన్నారు.అనంతరం అధికారులు జాతర ఏర్పాట్లను స్వయంగా పరిశీలిస్తూ అధికారులకు పలు సలహాలు సూచనలు ఇచ్చారు. శానిటేషన్ పనులు విస్తృతంగా చేపట్టాలని అధికారులు నిరంతరం పర్యవేక్షించాలి అన్నారు. తదనంతరం వేద పండితులు ఆలయ అతిథి మర్యాదలతో స్వాగతం పలికారు. అధికారులు స్వామివారిని దర్శించుకున్న అనంతరం వేద పండితులు మంత్రోచ్చారణతో ఆశీర్వచనం కార్యక్రమం నిర్వహించారు. ఆలయ అధికారులు తీర్థప్రసాదాలు అందించారు.ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి స్వరూప, తహసీల్దార్ శ్రీనివాస్ ఎంపీడీవో రాములు, దేవస్థాన కార్య నిర్వహణ అధికారి మోహన్, రోడ్లు భవనాలు డివిజనల్ అధికారి అశోక్, విద్యుత్ శాఖ ఏడి శ్రీనివాస్, మిషన్ భగీరథ డి ఈ సంధ్య, ఏ ఈ ప్రశాంతి, సీఐ మహేందర్ రెడ్డి, పశు సంవర్ధక శాఖ అధికారి రాధాకిషన్, విద్యుత్ శాఖ ఏ. ఈ రణధీర్,పాలకుర్తి ఎస్ ఐ పవన్ కుమార్ ఆర్.ఐ రాకేష్,ఆలయ సూపర్ డెంట్ వెంకటయ్య,తదితరులు పాల్గొన్నారు.





# కోట గుళ్ళ శివ కళ్యాణ మహోత్సవానికి అధికారులకు ఆహ్వానం

గణపురం రూరల్, ఫిబ్రవరి 22 మేజర్ న్యూస్ సూర్య: కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో ఈనెల 26 నుండి 28 వరకు నిర్వహించనున్న శివ కళ్యాణ మహోత్సవానికి గణపురంలోని దేవాలయాలు మండల అధికారులకు ఆహ్వాన పత్రికలను





శనివారం అందజేశారు.మండల కేంద్రంలోని గ్రామదేవతలు, పోచమ్మ తల్లి, శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామి దేవాలయం, దక్షిణముఖ ఆంజనేయ స్వామి సాయిబాబా దేవాలయాల్లో వేద పండితులు గోవర్ధన దుర్వాస ఆచార్యులు, వేణుగోపాలచార్యులకు స్థానిక ఎస్ఐ రేఖ అశోక్, ఎంపీడీవో ఎల్



భాస్కర్, గణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు అల్లూరి అనూష, విద్యుత్ శాఖ ఏఈ వెంకటరమణ ల తో పాటు గణపురం పంచాయతీ కార్యదర్శి ఉమ్మల్ల విజేందర్ లకు కోట గుళ్ళ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో కళ్యాణ, ఆహ్వాన పత్రికలను అందజేశారు.

# విద్యార్థుల్లో మానసిక దృఢత్వాన్ని పెంపొందించడానికే స్ఫూర్తి కార్యక్రమం



**వరంగల్ జిల్లా కలెక్టర్ డా సత్య శారద**

**ఎస్ ఎన్ నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో స్ఫూర్తి కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్**

**విద్యార్థులతో కలిసి పక్షి షార్ట్ ఫిలిం వీక్షించిన కలెక్టర్**

**10వ తరగతిలో 9.7 జీపీఏ సాధించే విద్యార్థులతో కలసి భోజనం చేస్తానన్న కలెక్టర్**



వరంగల్ టౌన్, ఫిబ్రవరి 22 ,మేజర్ న్యూస్ సూర్య: విద్యార్థుల్లో మానసిక దృఢత్వాన్ని పెంపొందించడానికే 'స్ఫూర్తి' కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద అన్నారు. శనివారం వరంగల్ నగర పరిధి లోని ఎస్ ఎన్ నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో జరిగిన స్ఫూర్తి కార్యక్రమంలో కలెక్టర్ సత్య శారద, ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలసి హాజరైనారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలెక్టర్ ముచ్చటించి వారు భవిష్యత్తులో ఏం కావాలనుకున్నారో అడిగి తెలుసు కున్నారు. విద్యార్థులు నిర్దిష్ట లక్ష్యాన్ని నిర్దేశించుకొని దానికనుగుణంగా క్రమశిక్షణతో ఇష్టపడి చదవాలన్నారు. పదవ తరగతిలో 9.7 జీపీఏ సాధించే విద్యార్థులతో కలసి భోజనం చేస్తానని కలెక్టర్ పేర్కొన్నారు. విద్యార్థులు భయం వీడితే ఏదైనా సాధించగలరని జిల్లా స్థాయి లో పిల్లల్లో ఆత్మస్థైర్యాన్ని నెలకొల్పే విధం గా ప్రేరణ కలిగిస్తున్నామని తెలిపారు. వచ్చే 15 ఏళ్లలో ప్రపంచాన్ని శాసించే స్థాయిలో భారత యువత నిలుస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తూ ఆ స్థాయిలో తమ నైపుణ్యాలను పెంపొందించు కోవాలని, ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ విని యోగించి నూతన ఆవిష్కరణలు చేయాలన్నారు.మొబైల్ ఫోన్లను, సాంకేతికత ను (టెక్నాలజీ) అవసరం మేరకే వినియోగించుకోవాలని, అధికంగా విని యోగిస్తే బానిస గా మారి తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి వస్తుందన్నారు. విద్యార్థులకు సాయంత్రం వేళలో అందించే స్నాక్స్ ను రుచిచూసిన కలెక్టర్ బాగుందని అభినందించారు.విద్యార్థులు ఈవ్ టీజింగ్ కు గురి అవుతున్నా రని విద్యార్థుల తల్లిదండ్రులు కలెక్టర్ దృష్టికి తీసుకు రాగా స్పందించిన కలెక్టర్ ఏ సి పి తో చర వాణి లో మాట్లాడి వెంటనే తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భం గా విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్స్ రైటింగ్ ప్యాడ్స్ ను కలెక్టర్ అందజేశార్. కార్యక్రమం లో డి ఆర్ డి ఓ కౌసల్య ,ఆర్ డి ఓ సత్యపాల్ రెడ్డి , తహసిల్దార్ ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.





## ప్రభుత్వ పాఠశాలల్లో అభివృద్ధి పనులను గడువులోగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**మొదటి విడత లో 2కోట్ల 74లక్షల 15 వేల రూపాయలు**

**పిఎం శ్రీ పథకం కింద ఎంపికైన**

**పాఠశాల అభివృద్ధి పనులపై సమీక్ష**

వరంగల్ ప్రతినిధి ఫిబ్రవరి22 మేజర్ న్యూస్ (సూర్య):జిల్లాలో పీఎం శ్రీ పథకం కింద ప్రభుత్వ పాఠశాలల్లో అభివృద్ధి పనులను వేగ వంతంగా చేపట్టి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు.శనివారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ డాక్టర్ సత్య శారద అదనపు కలెక్టర్ సంధ్యారాణి,జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి లతో కలిసి పీఎం శ్రీ పథకం కింద ఎంపికైన 16 ప్రభుత్వ పాఠశాలలో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులను సమీక్షించి సమర్థవంతంగా నిర్వహించుటకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ పథకం కింద మొదటి విడుత లో 10 ప్రభుత్వ పాఠశాలల్లో 2 కోట్ల 74 లక్షల 15వేల రూపాయల నిధులతో పాఠశాలల్లో ఎల్ఈడి లైట్లు ఏర్పాటు, పాఠశాలలో పచ్చదనం, వర్మి కంపోస్ట్,కిచెన్ గార్డెన్లు, వివిధ రంగులతో కూడిన డస్ట్ బిన్ల,స్వచ్ఛత





పక్వాడ స్వచ్ఛతనం కార్యక్రమం, నిపుణుతో చర్చలు, వైజ్ఞానిక క్షేత్ర స్థాయి సందర్శనలు తదితర అంశాలను ప్రణాళికబద్ధంగా వేగవంతం గా చేపట్టాలని ఆదేశించారు.అదేవిధంగా రెండవ విడతలో పీఎం శ్రీ పథకం కింద 6 ప్రభుత్వ పాఠశాలలకు మంజూరైన 20 లక్షల 25 వేల 500 రూపాయల నిధులతో ఎల్ఈడి లైట్లు ఏర్పాటు పాఠశాలల్లో స్వచ్ఛ పచ్చదనం పెంపొందించుట హెర్బల్ గార్డెన్ల ఏర్పాటు, డిప్ ఇరిగేషన్ సిస్టం, వర్మీ కంపోస్ట్ ఇంకుడు గుంటలు, వివిధ రంగులతో కూడిన డస్ట్ బిన్లు, స్వచ్ఛత పక్వాడ స్వచ్ఛదనం కార్యక్రమం, నిపుణుతో చర్చలు, విద్యార్థులకు క్షేత్రస్థాయి వైజ్ఞానిక సందర్శన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ తెలిపారు.జిల్లా సమగ్ర అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో వర్మి కంపోస్టులు, ఇంకుడు గుంతలు ఏర్పాటు,జిల్లా ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో కిచెన్ గార్డెన్లు ఏర్పాటు,రెడ్కో సంస్థ ఆధ్వర్యంలో పాఠశాలల్లో ఎల్ఈడీ బల్బుల ఏర్పాటుకు నిత్యం పర్యవేక్షిస్తూ సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయుల సమన్వయంతో మార్చి మొదటి వారంలోగా ఆయా పనులను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ కౌసల్యాదేవి,జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సంగీతలక్ష్మి, జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్,సెక్టోరల్ ఆఫీసర్లు, పాల్గొన్నారు.

## సాగునీరు రైతులకు సక్రమంగా అందించాలి

**పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి**



తొర్రూర్ ఫిబ్రవరి 22 మేజర్ న్యూస్ (సూర్య) : యాసంగి పంటకు సాగునీరు సక్రమంగా అందించాలని, పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి అన్నారు. శనివారం ఇరిగేషన్ శాఖ ఉన్నాతధికారులతో ఫోన్ లో మాట్లాడి సాగు నీరు సరఫరా చేసే విధానాలను అడిగి తెలుసుకున్నారు. ఇటీవలి కాలంలో రైతులకు సాగునీరు సరఫరా సరిగా లేదని తెలపడంతో ఆమె స్పందించారు. నీటి కొరత కారణంగా పంటల పరిస్థితి దృష్ట్యా, నియోజకవర్గంలోని వివిధ మండలాలకు సంబంధించిన రైతులకు సాగునీరు సక్రమంగా అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ. ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షణ చేయాలని సూచించారు. రైతులకు సాగునీరు అందించడం ముఖ్యమైన అంశమని పేర్కొన్నారు. రైతులకు ప్రధాన జీవనోపాధి వ్యవసాయమే అన్నారు. ఆమె మాటల్లో, ఇది ఒక విస్తృత సమస్య కావడంతో అధికారులు ప్రతిభతో, చిత్తశుద్ధితో వ్యవహరించాలని, రైతుల కోసం మనం అండగా నిలవాలని కోరారు. నీరు అందరికీ సమానంగా, క్రమంగా సమయానుకూలంగా అందించే బాధ్యత మనదే అన్నారు. నియోజకవర్గంలో ఉన్న రైతులకు సకాలంలో నీళ్లు అందించి జీవన ప్రమాణాలను మెరుగుపరిచే విధంగా పని చేయాలన్నారు.

# త్వరలో ఎడమకాలువ నిర్మాణం పూర్తి చేసి సాగు నీరందిస్తాం

**రిజర్వాయర్ వద్దే నీటి అవసరాలపై రైతులతో ముఖాముఖీ**

**6 నెలల్లో బోడ బండ తండాకు సాగు నీరు అందిస్తా**

**15 రోజులు నీటి పంపింగ్ కొనసాగించాలని ఆదేశాలు**

**మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి**



స్టేషన్ ఘనపూర్ (చిల్పూర్) ,ఫిబ్రవరి 22,మేజర్ న్యూస్(సూర్య): 6 నెలల్లో బోడబండ తండాకు సాగు నీరు అందిస్తానని రైతులు పండించే ప్రతీ ఎకరానికి 100శాతం సాగు నీరు అందించే బాధ్యత తనదని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి రైతులకు హామీ ఇచ్చారు. జనగామ జిల్లా చిల్పూర్ మండలం ఫతేపూర్, గార్లగడ్డ తండా గ్రామాల పరిధిలోని పంట పొలాలను ఎమ్మెల్యే కడియం శ్రీహరి శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పొలాల వద్దకు వెళ్లి పంట ఏవిధంగా ఉంది,సాగు నీరు అందుతుందా అనే విషయాలను శ్రీహరి రైతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మల్లన్నగండి రిజర్వాయర్ వద్దకు వెళ్లి రిజర్వాయర్ లోకి నీటి పంపింగ్ ను పరిశీలించారు. నీటి పారుదల శాఖ అధికారులతో మాట్లాడి వచ్చే 15రోజులు రిజర్వాయర్ లోకి నీటి పంపింగ్ కొనసాగాలని ఆదేశించారు. రిజర్వాయర్ వద్దే స్థానిక రైతులతో ముఖాముఖీ నిర్వహించారు. సాగు నీటి సమస్యలను రైతులు ఎమ్మెల్యేకు వివరించారు. మల్లన్న గండి ఎడమ కాలువ నిర్మాణానికి సర్వే పూర్తి అయి భూ సేకరణ కూడా జరిగిందని త్వరలోనే ఎడమ కాలువ నిర్మాణం పూర్తి చేసి రైతులకు నీరు అందిస్తామని వెల్లడించారు. వారం రోజులలో నీటి పారుదల శాఖ అధికారులు, ఆర్డీవో, ఇతర అధికారులతో ఇక్కడే సమీక్షా నిర్వహిస్తానన్నారు. సాగు నీరు విషయంలో అధికారులతో సంబంధం లేదని ఏ సమస్య ఉన్నా పరిష్కరించే బాధ్యత తనదని తెలిపారు. సాంకేతిక సమస్యల వల్ల నెల రోజులు మోటార్లు నడవక పోవడం వల్ల రిజర్వాయర్లలో నీటి నిలువలు పడిపోయాయని మళ్ళీ వారం రోజుల నుండి మోటార్లు నడుస్తున్నాయని వివరించారు. రానున్న 45రోజులు ఎట్టిపరిస్థితుల్లో నీటి పంపింగ్ ఆగడానికి విలులేదని నీటి పారుదల శాఖ అధికారులను ఆదేశించారు. ఏదైనా సమస్య ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. వచ్చే వర్షాకాలంలోపు పైపు లైన్ సామర్థ్యం పెంచి చెరువు నింపి రెండు పంటలకు సాగు నీరు అందే విధంగా చేస్తానని వెల్లడించారు. ఎమ్మెల్యే స్వయంగా వచ్చి తమ సమస్యలు తెలుసుకొని పంట పొలాలకు సాగు నీరు అందించడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చిల్పూర్ గుట్ట ఛైర్మెన్ పొట్లపల్లి శ్రీధరరావు,మండలాధ్యక్షుడు గడ్డమీది సురేష్ కుమార్,పీఏ సిఎస్ చైర్మన్ దూదిపాల నరేందర్ రెడ్డి,పీఏసీఎస్ వైస్ చైర్మన్ చిర్ర నాగరాజు,బ్లాక్ కాంగ్రెస్ ఇంచార్జ్ నాగరబోయిన శ్రీరాములు,మార్కెట్ డైరెక్టర్ మారపాక వసంత్, మాజీ సర్పంచ్ రుప్లా నాయక్,లింగారెడ్డి, కర్నెకంటి వెంకన్న, జిల్లా నాయకులు రాపోలు మధుసూదన్ రెడ్డి,నాగరబోయిన యాదగిరి,పోలేపెల్లి రంజిత్ రెడ్డి,సతీష్ రెడ్డి, ఐలోని సుధాకర్, పోకల నారాయణ,సంజీవ నాయక్ తదితరులు పాల్గొన్నారు.







## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట

మల్హార్, ఫిబ్రవరి 22 మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని రుద్రారం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన దుద్దిళ్ళ పోసక్క, బోడ సమ్మక్కల కుటుంబాలను శనివారం బిఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ ఇంచార్జీ, మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరమార్షించి మృతికి గల కారణాలను వారి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మృతుల చిత్రపటాలకు నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారి వెంట బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో టెన్త్ టాలెంట్ టెస్ట్

భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 22 మేజర్ న్యూస్: ఎస్ఎఫ్ఐ భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం టెన్త్ టాలెంట్ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సకినాల వికాస్ మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ టెన్త్ టాలెంట్ టెస్ట్ జిల్లా కేంద్రంలో నిర్వహించడం జరిగిందని ఆయన అన్నారు ప్రారంభమైన ఎస్ఎఫ్ఐ టెన్త్ టాలెంట్ టెస్ట్ జిల్లా వ్యాప్తంగా మూడు రోజులపాటు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు ఎస్ఎఫ్ఐ అంటేనే విద్యార్థుల సమస్యల పై నిరంతరం పోరాటం చేస్తూ. విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికి తీయడంలో ఎస్ఎఫ్ఐ ముందుంటుందని ఈ సందర్భంగా తెలిపారు . అదేవిధంగా ఎస్ఎఫ్ఐ టెన్త్ టాలెంట్ టెస్ట్ అనంతరం విద్యార్థులకు సంబంధించి ప్రతిభను గుర్తించి ప్రతి మండలం నుంచి టాప్ టెన్ మెంబెర్స్ ని సెలెక్ట్ చేసి ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అభినందన సభ నిర్వహించి టాలెంట్ టెస్ట్ లో ఫస్ట్ సెకండ్ వచ్చిన అధిక మార్కులు సాధించిన. విద్యార్థులకు సంబంధించి మండలాల వారి టాప్ టెన్ మెంబెర్స్ ని తీసి అభినందన సభ ఏర్పాటు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డిగ్రీ కళాశాల కమిటీ సభ్యులు



నందకిషోర్ ఎస్ఎఫ్ఐ ప్రభుత్వ జూనియర్ కళాశాల కమిటీ సభ్యుడు ప్రకాష్ ప్రభుత్వ జూనియర్ కళాశాల కమిటీ సభ్యులు అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు పండించిన పంటకు

# గిట్టుబాటు ధర వెంటనే ప్రకటించాలి

### ములుగు జిల్లా సీపీఐ ప్రధాన కార్యదర్శి తోట మల్లికార్జునరావు



వెంకటాపురం నూగూరు ఫిబ్రవరి 22 సూర్య మేజర్ న్యూస్ : వెంకటాపురం మండలంలో రైతులతో రైతు జిల్లా అధ్యక్షులు తో కలిసి ములుగు జిల్లా సీపీఐ ప్రధాన కార్యదర్శి తోట మల్లికార్జునరావు వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు గత సంవత్సరం ఇదే రోజుల్లో మిర్చిమార్కెట్ వరంగ ల్ గుంటూరు ఖమ్మం మార్కెట్లు కొనుగోళ్లు కింటాకు 25 వేలనుండి రకాలనుబట్టి 30 వేల వరకు నడి సింది రైతు కళ్ళలో ఆనందం కలిగింది. అదే మార్కెట్ ఈ సంవత్సరం ఈ నెలలో మరీ దిగజారి 9 వేల నుండి 12 వేలకు పడి పోవటం వలన రైతులు ఆందోళన చెందుతున్నారు రని దిగుబడులు అంతంత మాత్రంగా నే .ఉన్నవి పెట్టుబడులు ఎకరాకు ఒక్కటికి 2.5 లక్షల వరకు ఖర్చులు అవుతున్నాయని చేసిన అప్పులు ఎట్లా తీర్చాలని ఆవేదన చెందుతున్నారు . 10 క్వింటాళ్ల దిగుబడి రావడం లేదని చేను కవులు కూలీల ఖర్చులు ఎరువులు పురుగు మందులు పెట్టుబడులు కలిసి తడిసి మోపెడతుందని ఆవేదన వ్యక్తంచేశారు కేంద్రంలో బీజేపీ రాష్ట్రంలో కాంగ్రెస్ రైతులను పట్టించుకోకుండా చూస్తున్నారు ఇప్పటికైనా రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు వెంటనే ప్రకటించి అదు కోవాలని డిమాండ్ చేశారు క్వింటాలు ఒక్కంటికి 26 నుండి మిర్చి రకాల కనుగుణంగా 30 వేల రూపాయలు కొనుగోలు చేసేందుకు వ్యవసాయ శాఖామంత్రులతో మాట్లాడి సరిఅయిన మద్దతు ధర వచ్చే విదంగా మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొరవ చూపాలని తెలియ జేశారు వెంట్టనే మీరు చొరవ చూపనియడల ఆందోళనకు సిద్ధంగా ఉన్నామని నాతో మాట్లాడిన రైతులు ఆందోళన వ్యక్తం చేసారు రైతులే వెన్నెముక అనే మననోటితో పలికే మనమే పట్టిచుకో లేదని ఆవేదన చెందారు ఇప్పటి కైనా సరైన సమయం అసన్నమైనదని ఈ సందర్బంగా రైతులను ఆదుకునేందుకు ముందుకు రావాలని కోరారు మీరు పట్టించుకోక పోతే చూస్తూ ఊరుకోపోమని జిల్లా వ్యాప్తంగా రైతు లను సమీకరించి ఆందోళన సేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో తెలంగా ణా రైతు సంగం జిల్లా అధ్యక్షులు గడ్డం రామకృష్ణ శ్యామల సుబ్బారావు గారాపు వెంకటేశ్వర్లు సంద్రగొండ నాగేస్ .గగ్గురి రవి బొౌట నాగేష్ గగ్గురి శ్రీను దర్రా మహేష్ దర్రా రవి బోలె సారయ్య బంధ కార్తీక్ గారాపు నరసింహులు గౌరాపు నాగేంద్ర ప్రసాద్ అంగాల రమేష్ సంద్రగొండ పోతురాజు అంగాల సారయ్య బొౌట నరసింహారావు బొౌట ప్రశాంత్ బొల్లే జగన్ బొౌట కళ్యాణ్ తదితర రైతులు పాల్గొన్నారు

# గ్రామపంచాయతీ ప్రత్యేక పారిశుద్ధ్య పనులు



కాళేశ్వరం ఫిబ్రవరి 22 (మేజర్ న్యూస్ సూర్య) :జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలో మహాశివరాత్రి కి ప్రత్యేక పారిశుద్ధ్య పనులు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో జోరుగా కొనసాగుతున్నాయి. శనివారం గోదావరి మెయిన్ పుష్కర ఘాటు, విఐపి ఘాట్ వద్ద భక్తులు వదిలేసిన దుస్తులు, వ్యర్థాలను తొలగించారు. నాలుగు





ప్రదేశాల్లో ఏర్పాటు చేసిన వాహనాల పార్కింగ్ స్థలాలను గ్రామపంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ ఆధ్వర్యంలో పార్కింగ్ స్థలాలను బ్లేడు ట్రాక్టర్ ల ద్వారా క్లీన్ చేయడం జరిగింది. మహాశివరాత్రి కి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తున్నారు.



# అదుపు తప్పితే.. అపాయమే

### బొగ్గులవాగు వంతెనకు సైడ్ రేయిలింగ్ నిర్మాణం చేపట్టాలి

మల్హర్, ఫిబ్రవరి 22 మేజర్ న్యూస్ సూర్య : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండలంలోని కొయ్యూరు గ్రామ సమీపంలో ఉన్న బొగ్గుల వాగు వంతెనకు సైడ్ రేయిలింగ్ విరిగి పోయి అత్యంత ప్రమాదకరంగా మారింది. సుమారు రెండేళ్ల క్రితం రేయిలింగ్ ను డీ కొట్టిన ఓ లారీ వాగులో పడి పల్టీ కొట్టింది. అప్పటి నుండి సంబంధిత అధికారులెవరు రేయిలింగ్ నిర్మాణం పనులు చేపట్టక పోవడంతో ఇరు జిల్లాల రవాణాకు ప్రధాన రహదారి కావడం మూలంగా నిత్యం వందలాది మంది తమ వాహనాలతో ప్రమాదం అంచున ప్రయాణం సాగిస్తున్నారు. దీంతో రోడ్డు అంచున ప్రయాణం చేసే సమయంలో అదుపు తప్పితే ప్రమాదం చోటుచేసుకునే ఆస్కారముంది. అధికారులు కాస్త ఈ బొగ్గుల వాగు వంతెనకు ఇప్పటికైన సంబంధిత అధికారులు రేయిలింగ్ నిర్మాణం పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని వాహనదారులు, ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.



# అనధికారికంగా విధులకు గైర్హాజరైన వైద్య సిబ్బందికి మెమో జారీ



ఇనుగుర్తి, ఫిబ్రవరి 22, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 21వ తేదీన మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సందర్శించి ఆకస్మికతనిఖీలు చేయగా ఆ సమయంలో వైద్యాధికారి మరియు వైద్య సిబ్బంది అనధికారికంగా విధులకు గైర్హాజరవడంతో కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మురళీధర్ అదే రోజు వైద్యాధికారి సురేష్ మరియు వైద్య సిబ్బంది బిక్షపతి, శ్రీదేవి, రమాదేవి, కృష్ణకుమారి, శ్రీనివాస్ లకు మెమో జారీ చేశారు. విధులకు హాజరు కాకపోవడానికి గల కారణాలను రెండు రోజులలో తెలియజేయాలని లేనియెడల వారిపై సీసీఏ నిబంధనల ప్రకారం క్రమశిక్షణ చర్యలు తీసుకోబడతాయని అన్నారు.

## పోలీస్ పెట్రోలింగ్ లో పారిపోతూ పట్టుబడ్డ నిందితులు ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్న ఎస్సై రమేష్ బాబు....



నెల్లికుదురు ఫిబ్రవరి 22 మేజర్ న్యూస్(సూర్య) పోలీస్ పెట్రోలింగ్లో పారిపోతూ పాటుపడ్డ నిందితులను అదుపులోకి తీసుకున్నట్టు ఎస్సై రమేష్ బాబు తెలిపారు.వివరాల ప్రకారం శనివారంమండలంలోని ఆలేరు లోపోలీస్ పెట్రోలింగ్ చేసి వావిలాలకు వెళ్తుండగావావిలాల క్రాస్ రోడ్ వద్దఇద్దరు వ్యక్తులుసంధ్య తండా కు చెందిన బానోతుసంతోష్,ధర్మ తండా కు చెందిన బానోతు నరేష్ బండిపైవస్తు పోలీసులను చూసి పారిపోవడంతో అనుమానంతో వెంబడించి పట్టుకోగావారి వద్దఉన్నటువంటి 25 లీటర్ల నాటు సారాస్వాధీన పరుచుకున్నామని అన్నారు.వారి వాహనాన్ని పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చి ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.ప్రభుత్వ నిషేధిత వ్యాపారాలను ప్రోత్సహించకుండావేసే వారిని గుర్తించి సమాచారం అందివ్వాలని సూచించారు.వారివెంట పోలీసుసిబ్బంది ఉన్నారు.

## పోలింగ్ బూత్ ని పరిశీలించిన ఆర్డీవో నారాయణ




శాయంపేట, ఫిబ్రవరి 22, మేజర్ న్యూస్ సూర్య : నల్గొండ, వరంగల్, ఖమ్మం జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నందున శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ కళాశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ బూత్ పనులను ను పరకాల ఆర్డిఓ నారాయణ స్థానిక ఎమ్మార్వో కల్వల సత్యనారాయణతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. పోలింగ్ బూత్ వద్ద మంచినీటి సౌకర్యంతో పాటు ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని సూచించారు. పోలింగ్ ఉదయం ఎనిమిది గంటలకు మొదలై నాలుగు గంటల వరకు ముగుస్తుందని తెలిపారు. ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా అధికారులు అన్ని చర్యలు చేపట్టాలని తెలిపారు. ఆయన వెంట కార్యదర్శి రత్నాకర్, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

# అఖిలభారత పద్మశాలి సంఘం మహాసభ పోస్టర్ ఆవిష్కరణ



మహబూబాబాద్ టౌన్, ఫిబ్రవరి 22, మేజర్ న్యూస్(సూర్య):మహబూబాబాద్ కేంద్రంలోని మార్కండేయ దేవాలయంలో రాష్ట్ర జిల్లా మండల గ్రామ కుల బంధువులతో భక్త మార్కండేయ శివునికి పూజ చేసిన అనంతరం,భక్త మార్కండేయ చిత్రపటానికి పూలమాల వేసి,సంఘ సమావేశం నిర్వహించిన అనంతరం ఈ నెల 09.03.2025 ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ నాంపల్లి హైదరాబాద్ నందు జరిగే 17వ అఖిల భారత పద్మశాలి సంఘం మహాసభ %�льт% 8వ తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామచందర్,చిలుక మారి వెంకటేశ్వర్లు,అనుమండ్ల వెంకటేశ్వర్లు,బొమ్మ వెంకటేశ్వర్లు,కొమ్మాకుల రాజేశ్వరరావు,చెన్నూరి విజయలక్ష్మి, కైరంకొండ వీరన్న,తౌటం శ్రీనివాస్, వడ్డేపల్లి రాజేందర్ మరియు జిల్లాలోని పద్మశాలి మండల అధ్యక్షులు గ్రామ కమిటీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# బండి సంజయ్ ని కలిసిన బిజెపి నేతలు

**- ఉప్పల్ రైల్వే స్టేషన్ లో కరీంనగర్ - తిరుపతి రైలు నిలిపేలా చూడాలని వినతి**

**- రైల్వే శాఖ మంత్రి తో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామన్న బండి సంజయ్**



కమలాపూర్ ఫిబ్రవరి 22 మేజర్ న్యూస్ సూర్య :- కమలాపూర్ మండలం ఉప్పల్ గ్రామానికి చెందిన బిజెపి నాయకులు శనివారం కేంద్ర మంత్రి బండి సంజయ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఉప్పల్ గ్రామానికి సంబంధించిన పలు సమస్యలను బండి సంజయ్ కి వివరించారు. ఉప్పల్ రైల్వే స్టేషన్ లో కరీంనగర్ - తిరుపతి రైలు నిలిపేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. భూపాలపల్లి, పరకాల, కమలాపూర్ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో ప్రజలు రైలు ప్రయాణం చేస్తుంటారని, తిరుపతికి వెళ్లే ప్రయాణికులకు ఉప్పల్ రైల్వే స్టేషన్ దగ్గరగా ఉండడంతో కరీంనగర్ - తిరుపతి రైల్ ఇక్కడ ఆగితే బాగుంటుందని ప్రయాణికులు కోరుతున్నారని బండి సంజయ్ కి తెలిపారు. ఉప్పల్ రైల్వే స్టేషన్ లో తిరుపతికి వెళ్లే రైలు ఆగకపోవడంతో ప్రయాణికులు వరంగల్, కాజీపేట రైల్వే స్టేషన్ కి వెళ్లి ఎక్కాల్సిన పరిస్థితి నెలకొందని వివరించారు. ఉప్పల్ రైల్వే స్టేషన్ కి భూపాలపల్లి, పరకాల, కమలాపూర్, హుజురాబాద్ ప్రాంతాల ప్రజలకు అనుకూలంగా ఉంటుందని తిరుపతి రైలు హాల్టింగ్ ఉంటే ప్రయాణికులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. కేంద్రమంత్రి బండి సంజయ్ సానుకూలంగా స్పందిస్తూ రైల్వే శాఖ మంత్రి, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు ర్యాకం శ్రీనివాస్ సీనియర్ నాయకులు తోట సురేష్, ప్రవీణ్ భూపతి, వేముల శ్రీనివాస్, రఘు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతమైన వాతావరణంలో టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలు నిర్వహించుకుందాం





## నడి కూడ పోలింగ్ బూత్ పరిశీలించిన ఎసిపి సతీష్ బాబు..సిఐ క్రాంతికుమార్

నడి కూడ ఫిబ్రవరి 22 మేజర్ న్యూస్ సూర్య: ఈనెల 28వ తేదీ టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణం లో జరుపుకోవాలని అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల కోడ్ ఉల్లంఘన చేయకూడదని చేసినచో వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని పరకాల అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ సతీష్ బాబు అన్నారు. శనివారం ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు నడి కూడ మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన పోలింగ్ బూత్ ను పరకాల అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ సతీష్ బాబు పరకాల ఇన్స్పెక్టర్ క్రాంతి కుమార్ పరిశీలించారు. అనంతరం ఎన్నికల సమయంలో నిర్వహించ వలసిన విధివిధానాలపై సంబంధిత అధికారులకు తగు సూచనలు ఇచ్చారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం




పాలకుర్తి, ఫిబ్రవరి 22 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ల జనహిత కార్యక్రమాల స్ఫూర్తితో పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు ఎడవెల్లి సోమ మల్లయ్య మండల కేంద్రంలోని ఏసి రెడ్డి కాలనీకి చెందిన కర్నెకంటి రాజేష్ (మెకానిక్ ) అనారోగ్యంతో ఈ నెల 15 వ తేదీన మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను ఎడవెల్లి సోమ మల్లయ్య వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 50 కిలోల బియ్యం అందించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు.ఈ కార్యక్రమంలో మృతుడి భార్య లక్ష్మీ, కూతుళ్ళు, కుటుంబ సభ్యులు, వెంకటాచారి, భైరు భార్గవ్, బొబ్బల శ్రీనివాస్, ఎడవెల్లి సునీల్ మహాజన్, కత్తుల నరేష్ యాదవ్, ఎడవెల్లి వెంకటేశ్వర్లు, మామిండ్ల యాకయ్య, సలేంద్ర సంపత్ యాదవ్, గాదెపాక రాములు, అవిరినేని సోమేశ్వర రావు, కమ్మగాని పరమేశ్వర్, ఎండీ సలీం, వీరమనేని నర్సింహారావు, మామిండ్ల సోమయ్య, గాదెపాక రాంచంద్రం, కామారపు సునీల్, వంగ అశోక్, గడపురం భాస్కర్, పసులాది ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో ఎమ్మెల్సీ కవిత పర్యటన



డోర్నకల్ ఫిబ్రవరి 22: మేజర్ న్యూస్ (సూర్య)సోమవారం రోజున డోర్నకల్ నియోజకవర్గ వ్యాప్తంగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల.కవిత పర్యటన విజయవంతం చేయాలని డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ సన్నాహక సమావేశలు నిర్వహించారు.మండలంలోని గోల్లచర్ల గ్రామంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవిత మన నియోజకవర్గానికి వస్తున్న సందర్భంగా నాయకులు, కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని వారికి ఘనంగా స్వాగతం పలికేందుకు సిద్ధం కావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బిక్షంరెడ్డి, మాజీ ఎంపీపీ బాలు,కత్తెరసాల విద్యాసాగర్,మధు,పాండు,అడ్వకేట్ రమేష్,శరత్,పోటు జనార్దన్, రామభద్రం, వీరన్న,కందుల.మధు,రమేష్,వీరారెడ్డి,కాడం.బాబు,కోటి తదితరులు పాల్గొన్నారు

## మచ్చర్లయ్య జాతరకు విద్యుత్ సౌకర్యం కోసం పరిశీలన



శాయంపేట : శాయంపేట మండల కేంద్రంలోని శ్రీమత్స్యగిరి స్వామి జాతర కోసం శ్రీ మచ్చర్లయ గుట్ట వద్ద కరెంటు సౌకర్యం కల్పించేందుకు దేవాలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ సామల బిక్షపతి, మండల విద్యుత్ శాఖ ఏఈ చందులాల్ తో కలిసి మత్స్యగిరి స్వామి జాతర జరిగే మచ్చర్లయ్య గుట్ట వద్ద శనివారం విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేయుట కొరకు పరిశీలన చేశారు. ప్రతి సంవత్సరం అత్యంత వైభవంగా జరిగే మత్స్యగిరి స్వామి జాతరకు కరెంటు లేక పోవడంతో భక్తులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో విద్యుత్ శాఖ ఏఈ చందులాలతో కలిసి జాతర జరిగే ప్రాంగణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఐదు విద్యుత్ స్తంభాలు, మినీ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేసేలా ప్రతిపాదనలు చేసినట్లు తెలిపారు. దీంతో జాతర సమయంలో విద్యుత్తు సరఫరా సమస్య తీరుతుందని భక్తులకు, జాతర ఉత్సవాలలో భక్తులకు ఎలాంటి ఇబ్బంది ఉండదని చైర్మన్ సామల బిక్షపతి తెలిపారు.

## పదవ తరగతి విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ పుస్తకాల పంపిణీ చేయడం ఆనందకరం

### రాష్ట్ర కార్మిక మినిమం వేజెస్ బోర్డ్ మెంబర్ చంద్ర ప్రకాష్

శాయంపేట, ఫిబ్రవరి 22, మేజర్ న్యూస్ సూర్య :మండలం లోని అన్ని ప్రభుత్వ పాఠశాల లో పదవ తరగతి చదువు చున్న విద్యార్థిని, విద్యార్థుల కు ఆల్ ఇన్ వన్ బుక్స్, ప్యాడ్స్, పెన్నులు పంపిణీ చేయడం ఆనందంగా ఉందని తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ బోర్డు మెంబర్ బాసని చంద్రప్రకాష్ అన్నారు. శనివారం మండలంలోని అన్ని పాఠశాలల హై స్కూల్ లలో విద్యార్థినీ, విద్యార్థులకు తల్లిదండ్రు లైన కీ"శే బాసని కైలాసం – కనుక లక్ష్మీల జ్ఞాపకార్థం మా సోదరుడు బాసని జయప్రకాష్( బెంగళూరు) డొనేట్ చేసినటువంటి ఈ బుక్స్, ప్యాడ్స్, పెన్నులు పంపిణీ చేయడం సంతోషంగా ఉందని అన్నారు. ఇట్టి పుస్తకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని పదవ తరగతిలో మంచి మార్కులు సాధించాలని, మండలంలో మొదటి ర్యాంకు సాధించిన వారికి 5 వేల రూపాయలు బహుకరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వనం సదానందం, తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద పెండ్యాల డిపిఎస్‌లో పులి సరోత్తమ్ రెడ్డి ఎన్నికల ప్రచారం







### నన్ను గెలిపిస్తే ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరిస్తా

ధర్మసాగర్ ఫిబ్రవరి 22 (మేజర్ న్యూస్) ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నన్ను గెలిపిస్తే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని బిజెపి అభ్యర్థి పులి సరోత్తమ్ రెడ్డి అన్నారు. శనివారం ధర్మసాగర్ మండలంలోని పెద్ద పెండ్యాల లో గల ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ఆవరణలో ఆయన ఉపాధ్యాయులతో సమావేశమై పలు సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. వరంగల్ ఖమ్మం నల్లగొండ టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ తనను గుర్తించి టికెట్ ఇచ్చిందని ఆయన అన్నారు. అత్యంత గౌరవప్రదమైన వృత్తిలో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించుటతోపాటు వారి బాగోగులు చూసుకోవడానికి కృషి చేస్తానని ఆయన అన్నారు. ఉపాధ్యాయ మిత్రులు 36 సంవత్సరాల అనుభవంఉండి ,ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం నిరంతర పాటుపడే నాయకుడు సరూత్తమ్ రెడ్డి అని బిజెపి రాష్ట్ర నాయకుడు బొజ్జపెల్లి సుభాష్ అన్నారు. ఉపాధ్యాయులంతా తనకు మొదటి ప్రాథమిక ఓటు వేసి తన అభ్యర్థిత్వాన్ని సపోర్ట్ చేసి గెలిపించాలని కోరారు. డి పీ ఎస్ అని ప్రతి ఉపాధ్యాయుని వ్యక్తిగతంగా కలిసి తమ ఓటు నాకే వేయాలని అభ్యర్థించారు. అభ్యర్థి వెంట ధర్మసాగర్ కన్వీనర్ గాజుల సంపత్ ,మండల ప్రధాన కార్యదర్శి కుమార్ ,మండల అధికార ప్రతినిధి శ్రీరాముల విజయ్ కుమార్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# అంధకారంలో కంఠత్మకూర్ అంగన్వాడి కేంద్రాలు






### కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విద్యార్థులు

### అంగన్వాడి కేంద్రాలను సందర్శించిన బుస్స తిరుపతి

నడి కూడ ఫిబ్రవరి 22 మేజర్ న్యూస్ సూర్య: ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం స్టడీ టూర్ లో భాగంగా నడికూడ మండలం కంఠత్మకూర్ గ్రామంలో అంగన్వాడి కేంద్రాలను మండల ప్రధాన కార్యదర్శి బుస్స తిరుపతి ఆధ్వర్యంలో సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా బుస్స తిరుపతి మాట్లాడుతూ కంఠత్మకూర్ గ్రామం లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో ఉన్న మూడు అంగన్వాడి కేంద్రాలు అంధకారంలో కొట్టుమిట్టాడుతున్నాయి. నాలుగవ నంబర్ అంగన్వాడి కేంద్రం లో ఒకటవ సెంటర్ మూడవ సెంటర్ కలిసి మూడు సెంటర్లు ఒకే గదిలో నడవడం జరుగుతుంది. ఉన్న ఒక గది శిథిలావస్థ గురై బిల్డింగ్ పెచ్చులు ఉడుతూ బండలు పగిలి వాటి కింద బల్లులు తేళ్లు ఉండి వాటితో భయం భయంగా కేంద్రాలను నడిపిస్తున్న బుస్స వనమాల, శశిరేఖ, రమాదేవి. టీచర్లు పిల్లలకు రక్షణ లేక చాలా ఇబ్బందులు పడుతున్నరు. దీని వలన సరైన వసతి లేక స్కూల్ కు వచ్చే పిల్లలు కూడా డ్రాప్ అవుట్ అవుతున్నారు. తప్పకుండా ఈ సమస్య మీద జిల్లా కలెక్టర్ పలుమార్లు సందర్శించిన ఎలాంటి ఫలితం లేకుండా పోయింది ఇప్పటికైనా స్పందిస్తూ, ఒకటవ సెంటర్ అంగన్వాడి కేంద్రాన్ని పిఎస్ పాఠశాలకి అటాచ్ చేసి పర్మినెంట్ బిల్డింగ్ కేటాయించాలి. మరియు మూడవ అంగన్వాడి కేంద్రానికి పర్మినెంట్ బిల్డింగ్ నిర్మించి తొందరలోనే అందించాలి. అని డిమాండ్ చేశారు నాలుగవ అంగన్వాడి సెంటర్ గదిని త్వరగా మరమ్మత్తులు చేపించాలి. వీటి మీద కలెక్టర్ ప్రావీణ్య చొరవ తీసుకోవాలని ధర్మ సమాజ్ పార్టీ నడికూడ మండల కమిటీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం. అని అన్నారు ఈ కార్యక్రమంలో. రత్నాకర్,తిరుపతి, సూర్యం తదితరులు పాల్గొన్నారు.

# ఊపందుకున్న ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

భీమదేవరపల్లి, ఫిబ్రవరి 22(మేజర్ న్యూస్ సూర్య):కాంగ్రెస్ అభ్యర్థి ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి కి మద్దతుగా శనివారం మండలంలో ఆ పార్టీ నాయకులు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. మండలంలోని ముస్తఫాపూర్, ధర్మారం, చంటయ్యపల్లి, కొత్తకొండ, గొల్లపల్లి గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ మాజీ మండలాధ్యక్షుడు ఊసకోయిల ప్రకాష్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్సీ ఎన్నికల గడువు సమీపిస్తున్న కొద్ది ప్రచారం వేగం పుంజుకుంది. తమ అభ్యర్థి తరపున, పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి ఊట్కూరి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పట్టభద్రులను కోరారు. ఇందులో నాయకులు గజ్జల రమేష్, జక్కుల అనిల్, సిద్ధమల్ల వెంకన్న, పిడిశెట్టి కనకయ్య, ఎదులాపురం తిరుపతి, సమ్మయ్య, రాజు, అరవింద్, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.



## పదవతరగతి పరీక్ష కేంద్రాలను పరిశీలించిన మండల విద్యాశాఖ అధికారి రాందాస్



నెల్లికుదురు ఫిబ్రవరి 22మేజర్ న్యూస్(సూర్య) పదవ తరగతివిద్యార్థులు పరీక్షలలోఅత్యుత్తమ ప్రతిభ కనబరచాలని మండల విద్యాశాఖ అధికారి రాందాసుఅన్నారు.శనివారం జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకుమండల కేంద్రంలోని పదవ తరగతి పరీక్ష కేంద్రాలయినటువంటి ప్రభుత్వ ఉన్నత పాఠశాల,ఆదర్శ పాఠశాలలను మండల విద్యాశాఖ అధికారి రాందాస్ పర్యవేక్షించి,సంబంధిత నివేదికను జిల్లా విద్యాశాఖ అధికారికిఅందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ పదవతరగతి పరీక్షలకుఅవసరమైన మౌలిక సదుపాయాలుతాగునీటి సౌకర్యం, మరుగు దొడ్లు,కాంపౌండ్ వాల్ ఎలక్ట్రిసిటీ వంటి వాటిని పరిశీలించామని అన్నారు. విద్యార్థులకు టీషర్ట ద్వారా కలిగిస్తున్న అవగాహనను వీక్షించా మని, విద్యార్థులుశ్రద్ధతో చదివిఅత్యధిక ఉత్తీర్ణతశాతాన్ని పొందాలని అన్నారు.

## విద్యార్థుల వీడ్కోలు సమావేశం



పాలకుర్తి పిబ్రవరి 22 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండలం గూడూరు తెలంగాణ గిరిజన బాలికల గురుకుల పాఠశాల ఇంటర్మీడియట్ విద్యార్థుల వీడుకోలు సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి కళాశాల ప్రిన్సిపల్ రేణుక రాథోడ్ అధ్యక్షతన జరిగిన పదవ తరగతి విద్యార్థులకు మరియు ఇంటర్ సెకండియర్ విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ఈ సంస్థల డిప్యూటీ సెక్రటరీ డి.ఎస్ వెంకన్న ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులలో విలువలను బయటకు తీయాలని ,ఈ పాఠశాలలో చదివిన విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో ఉండాలని, ప్రపంచం మెచ్చుకునేలా భారతదేశం గర్వించేలా ఈ చిన్నారి విద్యార్థులు తయారు కావాలని, అన్ని ఉన్నత విద్యాసంస్థలలో అనగా ఐఐటి, సివిల్స్, మెడికల్ ఇంజనీరింగ్ కళాశాలలో ఈ విద్యార్థులు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ సంగీత సాగర్,ఎంపీడీఓ ఆవుల రాములు, మండల విద్యాశాఖ ధికారి పోతుగంటి నరసయ్య, మాజీ సర్పంచ్ గూడూరు మాచర్ల పుల్లయ్య ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యలపై నిరంతర పోరాటం





### ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం లో బిజెపి నాయకులు డికె అరుణ,గంట రవికుమార్

వరంగల్ ప్రతినిధి ఫిబ్రవరి22 మేజర్ న్యూస్ (సూర్య) నల్గొండ-వరంగల్-ఖమ్మం ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం లో ఉద్యోగుల సమస్యలపై రానున్న రోజుల్లో బిజెపి పార్టీ పోరాటం చేస్తుందని అన్నారు.శనివారం వరంగల్ జిల్లా లోని బాలాజీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ,జయముఖి ఇంజనీరింగ్ కళాశాలలోని ఉపాధ్యాయులతో కలిసి సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బిజెపి జాతీయ మహిళా అధ్యక్షురాలు, మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ,బిజెపి బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సరోత్తం రెడ్డి,బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి అభ్యర్థి పులి సరోత్తం రెడ్డి ని గెలిపించాలని కోరారు. తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం 42 రోజులు సాగిన సకల జనుల సమ్మెలో కీలక పాత్రపోషించిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు నేడు ఈ దుస్తితి ఎందుకు వచ్చిందో ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు.రాష్ట్రంలో ఇంకా జీతభత్యాలు, మెడికల్ బిల్లులు,జీపీఎఫ్, గ్రాట్యుటీ బిల్స్ కోసం ఎదురుచూస్తూన్న పరిస్థితి దాపురించింది అన్నారు. కాంగ్రెస్ పాలనలో ఉద్యోగ, ఉపాధ్యాయులకు పీఆర్సీ, డీఏ,జీపీఎఫ్,మెడికల్, గ్రాట్యుటీ సమస్యలు ఇంకా తీరలేదని తెలిపారు. అసమర్థ కాంగ్రెస్ పాలనకు తగిన గుణపాఠం చెప్పాల్సిన సమయం వచ్చిందని అన్నారు.జీవో 317 మీద, పీఆర్సీ కోసం, డీఏలతో సహా బకాయిల విడుదల కోసం ప్రభుత్వం మీద పోరాటం చేసింది,చేసేది ఒక్క భారతీయ జనతా పార్టీ మాత్రమే అని గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయ్ చందర్ రెడ్డి,కుసుమ సతీష్ బాబు,కాలేజ్ చైర్మన్ రాజేంద్రప్రసాద్ రెడ్డి,రిటైర్డ్ ఉపాధ్యాయులు రవీందర్ శర్మ,ఎమ్మెల్సీ ఎన్నికల జిల్లా కన్వీనర్ బైరి మురళీకృష్ణ, నియోజకవర్గ ఎన్నికల కన్వీనర్ గుడిపూడి రాధాకృష్ణ, కట్ల రామచందర్ రెడ్డి,కళాశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాక్షేత్రంలో పనిచేసే ఎమ్మెల్సీ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డి ని గెలిపించండి



పాలకుర్తి పిబ్రవరి 22 మేజర్ న్యూస్ (సూర్య)ప్రజా సంఘాలు ప్రజాక్షేత్రంలో నిత్యం పనిచేసే ఎమ్మెల్సీ అభ్యర్థి అలిగిబెల్లి నర్సిరెడ్డి ను గెలిపించాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు దండిగా సందీప్ లు అన్నారు.శనివారం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మెల్సీ అభ్యర్థి నర్సిరెడ్డిని గెలిపించాలని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2019 సంవత్సరంలో జరిగిన ఎన్నికల్లో ఉపాధ్యాయ అధ్యాపక సంఘాల మద్దతు తొ ఎమ్మెల్సీగా ఎన్నికైన నర్సిరెడ్డి ఆనాటి నుండి ఉపాధ్యాయ అధ్యాపకుల గొంతుకగా నిరంతరం పనిచేస్తున్నారు.తెలంగాణ రాష్ట్రంలోని అన్ని యాజమాన్యాల ఉపాధ్యాయ అధ్యాపకుల సమస్యల పరిష్కారం కోసం శాసనమండలిలో తనకు గల అన్ని అవకాశాలను సమర్ధవంతంగా వినియోగించారని కేజీబీవీ. యుఆర్ఎస్ లో పనిచేస్తున్న ఉపాధ్యాయ ఉద్యోగులకు వేసవి సెలవులతో సహా 12 నెలల జీతం వచ్చేలా చేయడంలో. తెలంగాణ మొదటి పి,ఆర్,సి ని కాంట్రాక్టు అవుట్సోర్సింగ్ ఉద్యోగులకు కూడా వర్తింప చేయడంలో 120 రోజుల ప్రసూతి సెలవులను సాధించడంలో ఆయన అద్వితీయమైన కృషి చేశారని అన్నారు. మోడల్ స్కూల్ టీచర్ల బదిలీలకు ఏర్పడిన న్యాయమైన ఆటంకాలను అధిగమించి బదిలీలు జరిగే విధంగా తన కృషి ద్వారా ఉత్తర్వులు సాధించారని. పదోన్నతనులు. జీరో వన్ జీరో పద్దు ద్వారా వేతనాల చెల్లింపు కోసం కృషి కొనసాగుతుందని. ఉపాధ్యాయుల శ్రమకు తగిన వేతనాలు ఇవ్వాలని. కేర్ టేకర్లను నియమించి ఉపాధ్యాయులపై పని భారం తగ్గించాలని ఇటీవల జారీ చేసిన అసంబద్ధమైన టైం టేబుల్ సవరించాలని. అనేక పర్యాయాలు ప్రాతినిధ్యం చేయడంతో పాటు వారి పోరాటానికి అండగా ఉన్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉపాధ్యాయుల ఓట్లతో గెలిచినప్పటి నుంచి అలుగుబెల్లి నర్సిరెడ్డి వారి గొంతుకగా ప్రాతినిధ్యం వహిస్తున్న తీరును మనం గమనిస్తూ చూస్తున్నామని. శాస్త్రీయ దృక్పథం నిజాయితీ నిబద్ధత అవగాహన కలిగిన ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి అలుపెరగకుండా శ్రమిస్తున్న అలుగుబెల్లి నర్సిరెడ్డి గారికి మొదటి ప్రాధాన్యత ఒకటి ఓటుతో గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి ఏదునూరి మదార్, సిఐటియు నాయకులు మాసంపల్లి నాగయ్య తో పాటు వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఆకుల రమ,పిట్టల పాపయ్య కుటుంబాలను పరామర్శించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదల్ల

నెల్లికుదురు ఫిబ్రవరి 22 మేజర్ న్యూస్(సూర్య) మండలంలోని నైనాల గ్రామంలోఇటీవలె అనారోగ్యంతో మృతి చెందినఆకుల రామ కుటుంబాన్ని శనివారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదల్లయాదవరెడ్డిపరామర్శించి ఓదార్చారు.అనంతరం ఆయన మాట్లాడుతూకాంగ్రెస్ ప్రభుత్వం మీ కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా కల్పించారు.వారి వెంటమండల అధ్యక్షుడు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు ఉన్నారు.అనంతరం మండలంలోని రాజుల కొత్తపల్లి గ్రామంలోకాంగ్రెస్ పార్టీ నాయకులు పిట్టల యాకయ్య తండ్రి పిట్టల పాపయ్యఅనారోగ్యంతో మృతి చెందడంతో మృతదేహాన్ని పరామర్శించి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించిప్రగాఢ సానుభూతి తెలిపారు.కాంగ్రెస్ పార్టీ మీ కుటుంబానికి అండగా నిలుస్తుందనిపార్టీని నమ్ముకున్న ఏ ఒక్కరిని పార్టీ వదులుకోదని భరోసా ఇచ్చారు.వారి వెంట గ్రామ పార్టీ అధ్యక్షులు దేగల వెంకన్న,మాజీ ఎంపిటిసి వెల్ది గోవర్ధన్,ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ ప్రణయ్,మాజీ ఉపసర్పంచ్ తోట శ్రీనివాస్,గ్రామ ఉపాధ్యక్షులు బోల్లపల్లి వెంకన్న,ఎండి సుభాను,పిట్టల మురళి,యూత్ నాయకులుమూర్తి,కృష్ణమూర్తి,వెంకన్న నాయకులు తదితరులు ఉన్నారు.

## యూత్ సభ్యుని కుటుంబానికి ఆర్థిక భరోసా..!

**-మన కుటుంబాలకు మన ఆర్థిక భరోసా లో భాగంగా...**

**-రూ. 7 వేల 600లు అందించిన**

**అంబేద్కర్ యూత్ బృందం**

**-లక్ష్మీ నారాయణ పురం గ్రామంలో ఆపదలో**

**మేమున్నామనే మనోధైర్యం**



పాలకుర్తి పిబ్రవరి 22 మేజర్ న్యూస్ (సూర్య)జనగామ జిల్లా పాలకుర్తి మండలం లక్ష్మీనారాయణ పురం గ్రామం నిరుపేద కుటుంబానికి చెందిన అంబేద్కర్ యూత్ సభ్యుడు తూడి నాగన్న ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా మన కుటుంబాలకు మన ఆర్థిక భరోసా కార్యక్రమంలో భాగంగా వారి కుటుంబ సభ్యులకు రూ. 7 వేల 600 వందలను అంబేద్కర్ యూత్ అసోసియేషన్ సభ్యులు అందించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యూత్ అధ్యక్షుడు బండిపెల్లి యాదగిరి మాట్లాడుతూ ఆపదలో ఉన్న యూత్ సభ్యుల కుటుంబాలకు మేమున్నామనే మనో ధైర్యాన్ని కల్పిస్తూ ఆదుకోవాలనే సంకల్పంతో సంఘం తరపున ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు బండిపెల్లి మధు, బండిపెల్లి మనోహర్, తూటి భాస్కర్, చీటూరి ప్రభాకర్, బండిపెల్లి రమేష్, బండిపెల్లి ఉపేందర్ (పెద్ద) మాధారపు బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## రేపు మోడల్ స్కూల్ లో పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ

**మండల విద్యాధికారిని మారపల్లి సునీతా రాణి**



భీమదేవరపల్లి, ఫిబ్రవరి 22(మేజర్ న్యూస్ సూర్య):పదవ తరగతి విద్యార్థులు 10 జీపీఏ సాధించేందుకు ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు భీమదేవరపల్లి మండల విద్యాధికారిని మారపల్లి సునీతా రాణి అన్నారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయాన్ని శనివారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని వంటగది, వంట సామాగ్రిని పరిశీలించి, విద్యార్థినులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని సూచించారు. పదవ తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు ఎస్సీఈఆర్టీ టీసాట్ ద్వారా ప్రత్యేక శిక్షణ తరగతులు అందించారు. టీసాట్ కార్యక్రమంలో విద్యా నిపుణులు చెప్పిన అంశాలను నోటు పుస్తకాలలో రాసుకోవాలని విద్యార్థినులకు సూచించారు. ఈ సందర్భంగా ఎంఇఓ సునీత రాణి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం ములుకనూరు మోడల్ స్కూల్లో మండలంలో గల ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి పాఠశాల నుంచి ఐదు మంది విద్యార్థులను ఎంపిక చేసి పరీక్షల్లో పది జిపిఏ సాధించేందుకు నిపుణులచే మెలుకువలు, వ్యక్తిత్వ వికాస తరగతులు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఇందులో కేజీబీవీ ఎస్ఓ జ్యోతి, అధ్యాపక బృందం ఉన్నారు.

# బిసిలకు అన్యాయం చేస్తే ఊరుకునేది లేదు



**రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర**

**కేసీఆర్ కుటుంబ సమగ్ర సర్వే తో**

**అన్ని వర్గాల ప్రజల కు న్యాయం**

**కాంగ్రెస్ పాలనలో కావాలనే బిసిలకు అన్యాయం**

వరంగల్ ప్రతినిధి ఫిబ్రవరి22 మేజర్ న్యూస్ (సూర్య)కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు బిసిలకు తీరని అన్యాయం చేయాలని చూస్తే ఊరుకునేది లేదని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఆవేదన వ్యక్తం చేశారు.స్వాతంత్ర్యం సిద్ధించి 80ఏండ్లు సమీపిస్తున్న కూడా బిసిలకు కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ,చట్ట సభలలో రిజర్వేషన్స్ లేకపోవడం తీవ్ర బాధాకరమన్నారు.హైదరాబాద్ మియాపూర్ సత్యభారతి కన్వెన్షన్ హాలులో శనివారం జరిగిన మున్నూరుకాపు,కాపు ప్రతినిధుల సమావేశానికి ఎంపీ రవిచంద్ర ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిసిలు తమ న్యాయమైన హక్కుల సాధనకు,రాజ్యాధికారంలో జనాభా దామాషా ప్రకారం వాటా దక్కించుకునేందుకు సమరశీల పోరాటాలకు సిద్ధమవ్వాల్సిన సమయం ఆసన్నమైందన్నారు.దేశ జనాభాలో 50 శాతానికి పైగా ఉండి కూడా అన్ని రంగాలలో అన్యాయానికి గురి కావడం శోచనీయమన్నారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు 2014లో ఒకే ఒక రోజు జరిపించిన సమగ్ర కుటుంబ సర్వేకు భిన్నంగా రేవంత్ రెడ్డి బోగస్ సర్వే చేయించారని పేర్కొన్నారు. పదేళ్ల కాలంలో జనాభా 13.5% పెరుగుతుందని,ఆ లెక్కన చూస్తే తెలంగాణ జనాభా 4 కోట్ల 30 లక్షలు ఉంటుందని ఎంపీ వద్దిరాజు తెలిపారు.అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం జరిపించిన సర్వేలో 3 కోట్ల 70 లక్షలు మాత్రమే చూపించడం క్షమించరాని తప్పు అని ఆయన మండిపడ్డారు. రాష్ట్రం మొత్తం జనాభాను,మున్నూరు కాపులను, బిసిల లోని అన్ని కులాల జన సంఖ్యను తక్కువ చేసి చూపి అణచివేసే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు.ఈ విషయంలో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ లు వెంటనే స్పందించి బిసిల పక్షాన గట్టిగా నిలబడి ముఖ్యమంత్రిని నిలదీయాలని,లేనిపక్షంలో



భవిష్యత్ తరాలు క్షమించవని స్పష్టం చేశారు.రీసర్వేను 3.1% మాత్రానికే పరిమితం చేయకుండా,ప్రజలందరిని భాగస్వాములను చేయాలని ఎంపీ రవిచంద్ర డిమాండ్ చేశారు. ఇందుకోసం పీసీసీ అధ్యక్షుడు మహేష్,మంత్రి పొన్నం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై వత్తిడి పెంచాల్సిందిగా సలహా ఇచ్చారు.ఏపీలో పవన్ కళ్యాణ్ ప్రబల రాజకీయ శక్తిగా ఎదిగారని,మన రాష్ట్రంలో కూడా గణనీయమైన సంఖ్యలో ఉన్న మున్నూరుకాపులం బీసీలలోని ఇతర కులాల వారితో స్నేహపూర్వకంగా ముందుకు సాగుతూ రాజ్యాధికారం వైపు అడుగులేద్దామని ఎంపీ రవిచంద్ర పిలుపునిచ్చారు. అవసరమైన ప్రతి సందర్భంలో మనం సంఘటిత శక్తిని ప్రదర్శించాలని,ఐకమత్యమే బలం అని గుర్తు చేసుకుంటూ ముందుకు సాగుదామన్నారు.చట్టసభలలో 33%, స్థానిక సంస్థల ఎన్నికలలో 42 % రిజర్వేషన్స్, కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ సాధనకు,బోగస్ సర్వే నివేదికను తిప్పికొడుతూ మార్చి చివరి వారంలో లేదా ఏప్రిల్ నెలలో మున్నూరుకాపుల భారీ బహిరంగసభ జరుగుతుందని ఎంపీ వద్దిరాజు తెలిపారు.ఈ సమావేశం లో తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి రాంమోహన్,ప్రముఖ జర్నలిస్ట్ చందు జనార్ధన్, ఐఆర్ఏస్ రిటైర్డ్ అధికారి మంగబాబు,మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండా దేవయ్య తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

# కేసముద్రం విలేజ్ ఉన్నత పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం...



కేసముద్రం,ఫిబ్రవరి 22, మేజర్ న్యూస్ (సూర్య):కేసముద్రం విలేజ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించా రు.ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు పాఠములు బోధించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చీకటి వెంకట్రాం నర్సయ్య మాట్లాడుతూ..ఉపాధ్యాయ వృత్తి చాలా గౌరవ ప్రదమైనదని ఆ వృత్తిలో చేరడం చాలా అదృష్టం అని తెలిపారు.వృత్తిలో రాణించాలంటే చాలా కష్టపడాలన్నారు.అప్పుడే భావిభారత పౌరులను తయారు చేయగల మన్నారు.ఈ కార్య క్రమంలో ప్రధాన ఉపాధ్యాయులుగా బి. శివకుమార్, ఎంఈఓ గా యశ్వంత్, డి ఈ వో గా హాసిని పాల్గొన్నారు. అనంతరం ఉత్తమ బోధకులకు బహుమతులు అందజేశారు.ఈ కార్య క్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డు పరిశీలన







మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 22,మేజర్ న్యూస్ (సూర్యా): మహబూబాబాద్ మునిసిపాలిటీ కి చెందిన డంపింగ్ యార్డును, పట్టణంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను శనివారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో పరిశీలించారు. ఈ సందర్భంగా మునిసిపాలిటీ నుంచి ఎంత చెత్త సేకరణ జరుగుతోంది, ఎన్ని ట్రాక్టర్లు, ఆటోలు ఉన్నాయని అడిగారు. రోజుకు ఎన్ని మెట్రిక్ టన్నుల చెత్తను ట్రాక్టర్లు, ఆటోల ద్వారా డంపింగ్ యార్డుకు తరలిస్తున్నారని వివరాలు అడిగి తెలుసుకున్నారు. పట్టణంలో సేకరించిన చెత్తను యార్డులో వేరు చేస్తున్న విధానాన్ని పరిశీలించారు. అదేవిధంగా పట్టణంలోని కూరగాయల మార్కెట్, ఇతర ప్రాంతాలలో చెత్త సేకరణ, పారిశుధ్య నిర్వహణ పనులను తనిఖీ చేసి, కార్మికులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ ఎన్.రవీందర్, శానిటరీ ఇన్స్పెకర్ కర్ణాకర్, తోట రాజేష్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ క్రాంతీ తదితరులు పాల్గొన్నారు.

### సాగర్ కుటుంబాన్ని పరామర్శించిన చర్లపల్లి



మొగుల్ల పల్లి ఫిబ్రవరి 22 మేజర్ న్యూస్ (సూర్య)మొగుళ్ళపల్లి మండలంలోని ముల్కలపల్లి గ్రామానికి చెందిన బుర్ర రమేష్, ఇటీవల అనారోగ్య కారణాల వల్ల మృతి చెందగా ఆయన కుటుంబాన్ని ఆర్టిఐ నేత చర్లపల్లి వెంకటేశ్వర్లు గౌడ్ పరామర్శించి ఆయన ఆత్మకు శాంతి చేకూర్చాలని కోరుతూ అయన చిత్రపటానికి పూలమాలవేసి,పరామర్శించి కుటుంబానికి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో ,నిమ్మల వెంకటేష్, మల్లన్న, రామకృష్ణ నాగరాజు నగేష్ తదితరులు పాల్గొన్నారు

## పదవ తరగతి విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణులు కావాలి..





### పరీక్షలు అయ్యేంతవరకు టీవీలు సెల్ ఫోన్స్ వాడవద్దు..
### పదో తరగతి విద్యార్థులకు మండల స్థాయి అవగాహన సదస్సు..
### విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించిన తహసిల్దార్ నాగరాజు..

నడి కూడ ఫిబ్రవరి 22 మేజర్ న్యూస్ సూర్య: నడి కూడ మండలంలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులు వంద శాతంఉత్తీర్ణులు కావాలని మంచి మార్కులు తెచ్చుకోవాలని పరీక్షలు అయ్యేంతవరకు టీవీలకు సెల్ ఫోన్ లను పక్కకు పెట్టి చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని పరకాల రెవెన్యూ డివిజన్ అధికారి డాక్టర్ కే నారాయణ .నడికుడ మండల తహసీల్దార్ నాగరాజు .మండల విద్యాశాఖ అధికారి హనుమంతరావు. అన్నారు. శనివారం నడి కూడ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నడి కూడ మండలంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు పదవ తరగతిలో వంద శాతంఉత్తీర్ణత సాధనకై మరియు వ్యక్తిత్వ వికాసం పై మండల విద్యాశాఖ అధికారి హనుమంతరావు ఆధ్వర్యంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరకాల రెవిన్యూ డివిజన్ అధికారి డాక్టర్ కే నారాయణ. నడికుడ మండల తహసిల్దార్ నాగరాజు. ఎంపీడీవో చైతన్ కుమార్ రెడ్డి. మండల వ్యవసాయ శాఖ అధికారి జై సింగ్. హాజరయ్యారు. ఈ సందర్భంగా మండలంలోని పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ. నడి కూడ మండలంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులు మంచి మార్కులు తీసుకువచ్చి మండలాన్ని జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో నిలిచేలా వంద శాతం ఉత్తీర్ణులు కావాలని చదువుపై పరీక్షలు అయ్యేంతవరకు ప్రత్యేక శ్రద్ధ చూపించాలి అని అన్నారు. అనంతరం రెవిన్యూ డివిజన్ అధికారి మాట్లాడుతూ ప్రత్యేక శ్రద్ధతో చదువుకొని పదవ తరగతిలో మంచి మార్కులు సంపాదించుకొని మనల్ని పుట్టించిన తల్లిదండ్రులకు చదువు నేర్పిన గురువులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని అన్నారు. అదేవిధంగా తహసిల్దార్ నాగరాజు విద్యార్థులతో టీవీ మరియు సెల్ఫోన్ చూడకుండా ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. పదవ తరగతి పరీక్షలు అయ్యేంతవరకు విద్యార్థినీ విద్యార్థులు టీవీలు సెల్ఫోన్ చూడకూడదు వాడకూడదు అని తహసిల్దార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని జిల్లా పరిషత్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తొర్రూరు ప్రాంత సమస్యలను సత్వరమే పరిష్కరించాలి




### తొర్రూరు ఆర్టీవో గణేష్ కు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం

తొర్రూరు. ఫిబ్రవరి 22 మేజర్ న్యూస్ (సూర్య)తొర్రూరు ప్రాంత సమస్యల పరిష్కారానికి పాలకులు నిర్లక్ష్యం పై దశల వారి పోరాటాలను ఉధృతం చేస్తామని వామపక్ష పార్టీల నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శనివారం తొర్రూర్ లో ఆర్డీవో ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు. స్థానిక ప్రాంత సమస్యల పై వామపక్ష పార్టీల నాయకులు సిపిఐ రాష్ట్ర నాయకులు తమ్మెర విశ్వేశ్వరరావు, సిపిఐ ఎంఎల్ మాస్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి, సిపిఎం జిల్లా నాయకులు బొల్లం అశోక్ సంయుక్తంగా మాట్లాడుతూ, తొర్రూరులో మంజూరైన 100 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలని, ఆస్పత్రి త్వరితగతిన నిర్మించి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ప్రజా ప్రతినిధులు అధికారులు కృషి చేయాలన్నారు.తొర్రూరు పట్టణంలో ప్రైవేటు భూమిని కొనటానికి నిధుల కొరత ఉంటే వామపక్ష పార్టీలు జోల పట్టుకుని నిధులు వసూలు చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నామని అన్నారు.దీనిలో ప్రజాప్రతినిధులు కూడా పాల్గొనవచ్చని ఆహ్వానించారు. తొర్రూరు ప్రధాన రహదారిపై డ్రైనేజీని నిర్మాణాన్ని పూర్తి చేస్తూ కరెంటు పోల్స్ తొలగించాలని రోడ్డు నుండి డ్రైనేజీ వరకు సిసి రోడ్డు నిర్మించాలని అన్నారు. మినీ ట్యాంక్ బండ్ పనులు జరగకపోవటం తో వాటి నిర్మాణానికి వచ్చిన నిధులు మురిగిపోతున్న, ప్రభుత్వం స్పందించకపోవడం సరి కాదన్నారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని చేపట్టి ఇల్లు లేని వారికి నివాసాన్ని కల్పించాలని అన్నారు. డివిజన్ కేంద్రమైన తోరూరులో వివిధ ప్రభుత్వ కార్యాలయాలు ముఖ్యంగా ఎస్ టి ఓ, ఫైర్ స్టేషన్,ఇరిగేషన్ ఆఫీస్ తో పాటు మినీ స్టేడియం, బాలికల హై స్కూల్, పాలిటెక్నిక్ కాలేజ్ లు తదితర ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణాన్ని యుద్ద ప్రాతిపదికన నిర్మాణాన్ని చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు రైతులకు అంతర్గత రోడ్ల నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని అన్నారు. ఆర్డీవోకు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. దీనిపై స్పందించిన ఆర్డీవో మీ డిమాండ్ల ను జిల్లా కలెక్టర్ కు పంపిస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం తొర్రూర్ మండల కార్యదర్శి ఎండీ యాకుబ్, సిపిఐ తొర్రూర్ మండల బందు మహేందర్ , సిపిఐ మండల సహాయ కార్యదర్శి కిరణ్ , వీరన్న, జమ్మల శ్రీను, సోమిరెడ్డి, గుద్దేటి సాయి మల్లు, ఉమ్మగాని యాకయ్య, దొమ్మటి సోమయ్య వెంకట్ రెడ్డి, యాకన్న,తిమ్మిడి రవి, ధరావత్ యాకన్న, తాళ్ల వెంకటేశ్వర్లు, జితేందర్ రెడ్డి, వెంకన్న, మహేందర్ మురళి సంతోష్ నందీశ్వర్, సాయిలు, యాకయ్య, లక్ష్మయ్య, వెంకన్న ఓమ బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# యాబై ఆకుల తునికాకు కట్టకు ఆరు రూపాయల సాధనకై పోరాడుదాం




## యూనిట్ల టెండర్లు వెంటనే వేయించాలి
## సకాలంలో ప్రూనింగ్ పనులు చేపట్టాలి

కొత్తగూడ ఫిబ్రవరి 22 (మేజర్ న్యూస్ (సూర్య) కొత్తగూడ సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీపార్టీ ఆఫీసులో రాష్ట్ర కమిటీ ముద్రించిన పోస్టర్లను శనివారం రోజున ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు సిద్దబోయిన జీవన్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2025. సీజన్లో తునికాకు సేకరణకు కాంట్రాక్టర్లను ఆహ్వానించి టెండర్లు వేసి వెంటనే ప్రూనింగ్ పనులు చేపట్టాలని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ డిమాండ్ చేస్తుంది. యాబై ఆకులతో కూడిన కట్టకు ఆరు రూపాయలు ప్రభుత్వ రేటు గా నిర్వహించాలన్నారు. కొన్నేళ్లుగా పెండింగ్ లో ఉన్న బోనస్ ను ఆకు సేకరణకు ముందే ఆదివాసి పేద ప్రజలకు చెల్లించాలని డిమాండ్ చేశారు. తునికాకు కూలీలకు రావలసిన బోనస్ డబ్బుల చెల్లింపులలో అవకతవకలు అవినీతి అక్రమాలు జరిగినట్లు వెలుగులోకి వచ్చాయన్నారు. వీటిపై సమగ్ర విచారణ జరిపి అవినీతికి పాల్పడిన వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తునికాకు రేటును పెంచడం ద్వారా కూలీలు ఆకు టార్గెటును పూర్తి చేయడంతో పాటు కూలీలకు ప్రభుత్వాన్ని కాంట్రాక్టర్లకు ఆదాయం అందుతుందన్నారు. బహుళ ఆదాయాలకు అవకాశం ఉన్న తునికాకు సేకరణకు ఏర్పాట్లను త్వరితంగా పూర్తి చేయాలన్నారు. తునికాకు సేకరణ సందర్భంలో సంభవించే అన్ని రకాల ప్రమాదాలకు తగిన నష్టపరిహారం చెల్లించాలని అలాగే ప్రాణాలు కోల్పోయిన వారికి 25 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా చెల్లించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ, ఏఐకేఎంఎస్ కోరుతుంది. తెలంగాణ రాష్ట్రంలో ఆరు లక్షల మంది ఆదివాసులు గిరిజనులు పేద ప్రజలు తునికాకు సేకరణ పై ఆధారపడి జీవిస్తున్నారు. ప్రధానంగా వ్యవసాయం తర్వాత రెండవ ఆదాయం తునికాకు సేకరణే. తెలంగాణ రాష్ట్రంలో 196 యూనిట్లు ఉన్నాయి. ఆకు కొరతగా ఏర్పడుతున్న నేటి పరిస్థితులలో తునికాకు కోతకు సంబంధించిన అన్ని పనులకు కూలి రేట్లు ఉల్టా, పల్టా రేట్లు కల్లేదారుల జీతాలు, లోడింగ్, అన్ లోడింగ్, వంటి అన్ని రకాల పనులకు , స్త్రీ పురుషులకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని శ్రమకు తగ్గట్టుగా ప్రభుత్వమే రేట్లు పెంచాలని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఏఐకేఎంఎస్ డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో.సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ పార్టీ నాయకులు, కార్యకర్తలు కామ్రేడ్స్ ,దొంతోజు ఉపేందర్, జిట్టబోయిన రామచంద్రు గోగల రాంబాబు. గుండె శ్రీను. భూక్య శంకర్ వల్లభ సాంబరాజు మధ్యల రమేష్ లెంకల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో సరోత్తం రెడ్డి ని గెలిపించాలని ప్రచారం



శాయంపేట, ఫిబ్రవరి 22, మేజర్ న్యూస్ సూర్య : ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలలో ఎన్నికల ప్రచారాన్ని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నే మొగిలి హాజరయ్యారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఈ నెల 27 గురువారం రోజున వరంగల్- ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ శాసనమండలి నియోజకవర్గ ఎన్నికల్లో మీ ఆలోచన తెలంగాణ గమనాన్ని నిర్దేశిస్తుందని,ఉపాధ్యాయుల సమస్యలపై సమగ్ర అవగాహన పరిష్కారం పై చిత్తశుద్ధి ఉన్న నాయకుడు మన భూపాల్ పల్లి నియోజకవర్గానికి చెందిన బిజెపి అభ్యర్థి పులి సరోత్తం రెడ్డి ని శాసనమండలిలో ఎన్నికల్లో అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఉపాధ్యాయుల సమస్యలపై శాసనమండలిలో నిత్యం గళం వినిపించే బిజెపి అభ్యర్థిగా పోటీలో ఉన్నారని, ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చేందుకు విజ్ఞతతో సరైన నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. గతంలో జరిగిన మహబూబ్నగర్ - రంగారెడ్డి- హైదరాబాద్ టీచర్స్ ఎమ్మెల్సీలు బిజెపి అభ్యర్థి ఏవీఎన్ రెడ్డి, గెలవడం జరిగిందని ఆయనకు తోడుగా ఉపాధ్యాయుల సమస్యలపై తన గలాన్ని వినిపించడానికి ఫిబ్రవరి 27న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో మీ అమూల్యమైన మీ మొదటి ప్రాధాన్యత ఓటుతో బిజెపి అభ్యర్థి పులి సరోత్తంరెడ్డికి వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రాయరాకుల మొగిలి, జిల్లా కౌన్సిల్ కానుగుల నాగరాజు, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పు రాజు, యువ మోర్చా జిల్లా కార్యదర్శి లడే శివ, మండల సోషల్ మీడియా కన్వీనర్ ఎర్ర రాకేష్ రెడ్డి భూత్ అధ్యక్షులు కోమటి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థుల్లో జీవన ప్రమాణాలు పెంచేందుకు స్ఫూర్తి కార్యక్రమం






## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద
## మండలాల్లోని 45 ప్రభుత్వ,రెసిడెన్షియల్ పాఠశాలల్లో
## స్ఫూర్తి కార్యక్రమం నిర్వహణ.

వరంగల్ ప్రతినిధి ఫిబ్రవరి22 మేజర్ న్యూస్ (సూర్య)విద్యార్థుల్లో జీవన నైపుణ్యాలు పెంపొందించేందుకు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆలోచనల మేరకు వినూత్నంగా రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా వరంగల్ జిల్లాలో ఫిబ్రవరి 8వ తేదీన స్ఫూర్తి కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టడం జరిగింది.ప్రతి శనివారం ఒక మండలంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టి దశలవారీగా జిల్లాలోని 11 మండలాల్లో పూర్తి చేయనున్నారు.ఫిబ్రవరి 8వ తేదీన వరంగల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని 14 ప్రభుత్వ వసతి గృహాల్లో పూర్తి స్థాయి లో కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు. ఫిబ్రవరి 15 వ తేదీన రాయపర్తి మండలంలోని 15 ప్రభుత్వ పాఠశాలలు వసతి గృహాల లో 6 నుండి 12 వరకు చదివే పిల్లల కోసం ప్రత్యేకంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. జిల్లా కలెక్టర్ సత్య శారద శనివారం వరంగల్ పట్టణంలోని నరేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్ఫూర్తి కార్యక్రమంలో పాల్గొన్నారు. వరంగల్, ఖిలా వరంగల్ మండలాలలోని 45 ప్రభుత్వ పాఠశాలలు, వివిధ సంక్షేమ శాఖల వసతి గృహాలలో జిల్లా అధికారుల సమక్షంలో స్ఫూర్తి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.యునెస్కో,యూనిసెఫ్ ప్రపంచ ఆరోగ్య సంస్థ బాల బాలికల జీవన నైపుణ్యాలను అభివృద్ధికి రూపొందించిన అంశాలను దృష్టిలో ఉంచుకుని కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. విద్యార్థులు ఒత్తిడిని జయించి సామర్థ్యాలు పెంపొందించుకునేందుకు వినూత్నంగా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధికారులు, అపార అనుభవం కలిగిన విశ్రాంత ఉపాధ్యాయులు,45 ప్రభుత్వ పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎట్టకేలకు ఇసుక మాఫియా చేస్తున్న జాతుట్ శీను, జాటోత్ రాజు ట్రాక్టర్లను పట్టుకున్న ఎస్ఐ సురేష్.



నర్సింహులపేట ఫిబ్రవరి 22 సూర్యా మేజర్ న్యూస్ ఎట్టకేలకు ఇసుక మాఫియా చేస్తున్న జాటోత్ శీను,జాటూత్ రాజు ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్న ఎస్ఐ సురేష్. మండలంలోని అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్ఐ సురేష్ తెలిపారు. ట్రాక్టర్ ద్వారా ఇసుక తరలిస్తుండగా ఎర్రచక్రుతండాకు చెందిన జాటోతు శ్రీనుకు చెందిన ట్రాక్టర్ ను నర్సింహులపేటలో, కొమ్ములవంచ శివారు దుబ్బతండాకు చెందిన జాటోతు రాజుకు చెందిన ఇసుక ట్రాక్టర్ ను పడమటిగూడెం లో పట్టుకుని స్టేషన్ కు తరలించినట్లు తెలిపారు. ఈ ఇసుక ట్రాక్టర్లు ను స్వాధీన పరుచుకొని డైవర్లు, ఓనర్లపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. గ్రామాల్లో అక్రమంగా ఇసుక తరలిస్తే 100నంబరకు సమాచారమందించాలని ఎస్ఐ కోరారు. ఇసుక అక్రమంగా తరలిస్తే ఎంతటి వారిపైనైనా చట్టపరమైన కేసు నమోదు చేస్తానని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ రమేష్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# విజ్ఞాన విహారయాత్ర విద్యార్థులకు విజ్ఞానాన్ని పెంపొందిస్తుంది




## ప్రిన్సిపాల్ ఉపేందర్ రావు

నెల్లికుదురు ఫిబ్రవరి 22 మేజర్ న్యూస్(సూర్య) విజ్ఞాన విహారయాత్ర విద్యార్థులకువిజ్ఞానాన్ని పెంపొందిస్తుందని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ ఉపేందర్ రావ్ అన్నారు.పీఎం శ్రీ పథకంలో భాగంగాశనివారంమండల కేంద్రంలోనిఆదర్శ పాఠశాలవిద్యార్థులువిజ్ఞానాన్నిపెంపొందించుకోవడం కోసంచారిత్రకప్రదేశాలనుసందర్శించారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూయునెస్కో గుర్తింపు పొందిన తెలంగాణలో ప్రసిద్ధి చెందిన కాకతీయుల కళారూపం రామప్ప,లక్నవరం కళాక్షేత్రాలను సందర్శించారనిఅన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులువిద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.